# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 133 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -05- మే- 2025


## నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

జేమ్స్ కోమీ తన హత్యకు కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపణ

'86 47' కోడ్‌తో కోమీ ఇన్‌స్టా పోస్ట్... ఆ తర్వాత డిలీట్



కోమీ ఒక "బ్యాడ్ కాప్"

అని ట్రంప్ ఘాటు విమర్శ

అమెరికా : ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని,

## భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం




వణికిపోయిన దాయాది పాకిస్థాన్

అయితే, తమకు జరిగిన నష్టం జరగలేదని

ఇన్నాళ్లు బుకాయించిన పాక్

భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని

తాజాగా చెప్పిన పాక్ ప్రధాని

## ప్రపంచానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా ఉండాలి

డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే

### తెలంగాణ అగ్రస్థానం

138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉంది



హైదరాబాద్: డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు



## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

- తెనాలిలో వివిధ కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్న వైనం
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు




- చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్‌లో ఎగిసిపడ్డ మంటలు
- మంటల్లో చిక్కుకున్న నాలుగు కుటుంబాలు
- పాతబస్తీ ప్రమాదంపై మోదీ ఆరా.. బాధితులకు రెండు లక్షల పరిహారం
- సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..
- అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి

:హైదరాబాద్: నగరంలోని చార్మినార్ పరిధిలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చార్మినార్‌కు అత్యంత సమీపంలోని గుల్జార్ హౌస్ వద్ద ఉన్న ఓ జీ౦2 భవనంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 17 మంది మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంతో భవనంలో ఉన్న పలువురు ఊపిరి ఆడక స్పృహ కోల్పోయారు. దీంతో వారిని ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించారు. కొందరు ఘటనాస్థలంలో.. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మృతిచెందారు.

షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక, డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ, పోలీసు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఉన్న మరికొందరిని బయటకు తీసుకొచ్చారు. 10 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. గుల్జార్ హౌస్ పరిసరాల్లో దట్టంగా పొగ కమ్ముకోవడంతో శ్వాస తీసుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

మృతుల్లో 8 మంది చిన్నారులే..

ప్రహ్లాద్ (70), మున్నీ (70), రాజేందర్ మోదీ (65), సుమిత్ర (60), హమేయ్(7), అభిషేక్ (31), శీతల్ (35), ప్రియాంశ్ (4), ఇరాజ్ (2), ఆరుషి (3), రిషభ్ (4), ప్రథమ్ (ఏడాదిన్నర), అనుయాన్ (3), వర్ష (35), పంకజ్ (36), రజినీ (32), ఇద్దు (4),

### సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

అగ్ని ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 17 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబసభ్యులతో రేవంత్ ఫోన్‌లో మాట్లాడి ఓదార్చారు. మరోవైపు ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, అగ్నిమాపకశాఖ డీజీ నాగిరెడ్డి తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మిగతా.. 2లో

## ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదు

వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతాం




ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు

కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు

## తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో 'కొత్త పార్టీ'!

ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు

మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన




కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు

ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు

రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం

గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు

## కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో

కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల

ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం




కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే

## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

## రూ. 770 కోట్ల మేర దెబ్బ

పాకిస్థాన్‌కు టర్కీ మద్దతుతో భారతీయుల ఆగ్రహం




టర్కీలో భారతీయ వివాహ వేడుకలు తగ్గుముఖం

సుమారు 90 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్న టర్కీ




- రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుంది
- ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం
- 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి
- 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం
- పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం

హైదరాబాద్: రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన ఒక గుర్తింపు కార్డు జారీ చేసే విధానం అమలులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని చెప్పారు. వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి గారు "విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం"ను ప్రారంభించారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి గారి సమక్షంలో మార్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. మిగతా.. 2లో



## కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

అసదుద్దీన్ ఒవైసీ

- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం



హైదరాబాద్: పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు మిగతా.. 2లో

## ఎన్నికలప్పుడే రాజకీయాలు..

## తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి

ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలి



ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదు

హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోంది

# ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

## కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదు

గుంటూరు: కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

ఢిల్లీ: ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడితో అమాయకులైన 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ముష్కరులపై ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)తో పాటు పాకిస్థాన్‌లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు విరుచుకుపడ్డాయి. శత్రువుల కీలకమైన వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, భారత్ దాడులతో తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పైగా విజయం సాధించామని బుకాయించిన దాయాది పాకిస్థాన్ ఎట్టకేలకు నిజం ఒప్పుకుంది. భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని తాజాగా ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ నిజం బయటపెట్టారు. శుక్రవారం రాత్రి ఓ సభలో మాట్లాడుతూ... "మే 9-10 మధ్య అర్ధరాత్రి భారత్ దాడులు ప్రారంభించిన తర్వాత తెల్లవారుజామున 2.30 గంటలకు ఆర్మీ చీఫ్ జనరల్ మునీర్ నాకు కాల్ చేసి భారత్ బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు ఇతర ప్రాంతాలు దాడికి గురయ్యాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఏ స్థాయికి వెళ్లిందో అప్పుడే అర్థమైంది. ఆ సమయంలో పాక్ వైమానిక దళం సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించింది. మన ఎయిర్‌ఫోర్స్ దీటుగానే బదులిచ్చింది" అని పాక్ ప్రధాని వ్యాఖ్యానించారు.

# తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో ' కొత్త పార్టీ'!

## ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు


ఢిల్లీ: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీలో అంతర్గత పోరు ఒక్కొక్కటిగా బయటపడుతోంది. తాజాగా ఆప్ లో ఎప్పట్నుంచో నివురుగప్పిన నిప్పులో ఉన్న వర్గ పోరు వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు. తమకు అసలు పనే లేదని, ఇంకెందుకు కౌన్సిల్లరుగా ఉండటం అంటూ వారు రాజీనామాలు చేశారు. ఆప్ కు చెందిన 15 మంది కౌన్సిలర్లు రాజీనామాలు చేయడమే కాకుండా కొత్తగా ఓ పార్టీని ఏర్పాటు చేశారు. దీనికి ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు. కార్పోరేషన్ లో జరగాల్సిన పని ఏదీ జరగలేవు. మేము అధికారంలో ఉన్న సమయంలో కూడా ఏమీ చేయలేదు. కౌన్సిలర్లుగాఉండటం అనవసరం అని భావించే కొత్త పార్టీ పెట్టాం ' అని ఆమె స్పష్టం చేశారు. తాము ఆప్ లో ఉన్నామనే సంగతినే అధ్యక్షుడు కేజ్రీవాల్ మరిచిపోయినట్లున్నారని మరో కౌన్సిలర్ ముఖేస్ గోయల్ వ్యాఖ్యానించారు.

# కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

ఢిల్లీ: దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

# రూ. 770 కోట్ల మేర దెబ్బ




ఢిల్లీ: పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టర్కీకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు 'బాయ్‌కాట్ టర్కీ' నిరసన చేపట్టారు. ఈ ప్రభావం టర్కీ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్రంగా పడనుంది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు టర్కీ ఒక ప్రధాన ఆకర్షణగా మారింది. అక్కడి ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు టర్కీలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ "భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం టర్కీకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోంది" అని తెలిపారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 25 కోట్లు) వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 68 కోట్లు) వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ టర్కీ పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది టర్కీలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల టర్కీ సుమారు 90 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 770 కోట్లు) ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. టర్కీతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు టర్కీ నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా టర్కీ కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి



హైదరాబాద్: పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం

మొదటి పేజి తరువాయి



"రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించింది. తెలంగాణ, వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధించాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయింది. ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టింది. ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం. పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం. ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం. గతేడాది 20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి చెల్లించారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలి. ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం, ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సహాయం అందించడం కాదు. వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా సహాయం అందించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉంది. ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయి. 1967 లో చైనాతో, 1971 లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ గారు మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుంది" అని సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి గారు, వీహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




మొదటి పేజి తరువాయి

## అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి



అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగిందని చెప్పారు. సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. చిన్న ప్రమాదమే అయినా.. ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు. అగ్నిమాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన పరికరాలు, శిక్షణ అందించాల్సి ఉందని చెప్పారు. అగ్నిమాపక శాఖ సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు కేంద్రం తరఫున సాయం అందిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## పాతబస్తీ అగ్నిప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



పాతబస్తీ అగ్నిప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటన అత్యంత బాధాకారం. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్ జగన్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. చార్మినార్ గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 6.15గంటలకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎనిమిది మంది చిన్నారులతో సహా మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో పలువురు వేసవి సెలవుల కోసం ఇక్కడికి వచ్చినట్లు సమాచారం మరోవైపు, ప్రమాదంపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాల్ని వివరించారు. ప్రమాదం జరిగిన బిల్డింగ్ ఎంట్రన్స్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. ఇటీవల ఇంటిని చెక్క ప్యానెళ్లను ఏర్పాటు చేశారు. షార్ట్‌సర్క్యూట్ వల్ల చెలరేగిన మంటలకు చెక్క మొత్తం కాలి మంటలు వ్యాపించాయి. భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగిందని నాగిరెడ్డి తెలిపారు.

# నా హత్యకు కుట్రపన్నాడు ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

అమెరికా : ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేమ్స్ కోమీ ఒక 'బ్యాడ్ కాప్' (చెడ్డ పోలీసు అధికారి) అని ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జేమ్స్ కోమీ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో '86 47' అనే కోడ్‌ను పోస్ట్ చేసి, ఆ తర్వాత దానిని తొలగించారు. ఈ కోడ్‌కు "అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం" అనే అర్థం వస్తుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందిస్తూ, "ఆ కోడ్ అర్థం జేమ్స్ కోమీకి కచ్చితంగా తెలుసు. నన్ను హత్య చేయాలనేది అతని ఉద్దేశమని స్పష్టమవుతోంది. కోమీ సమర్థుడు కాకపోవచ్చు, కానీ ఆ కోడ్ అర్థం చేసుకునేంత తెలివి అతనికి ఉంది. దేశాధ్యక్షుడిని చంపాలని కోమీ పిలుపునిచ్చాడు" అని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలపై జేమ్స్ కోమీ స్పందించారు. తాను బీచ్‌లో షెల్స్ చిత్రాన్ని పోస్ట్ చేశానని, అధికారులు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఆ నంబర్లను హత్యలకు ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని, అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు రావడంతోనే పోస్టును డిలీట్ చేసినట్లు కోమీ వివరణ ఇచ్చారు. కోమీ పోస్ట్‌పై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కోమీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, గతంలోనూ డొనాల్డ్ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో పెన్సిల్వేనియాలో దుండగుడి కాల్పుల్లో ట్రంప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లోరిడాలో గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి తుపాకీతో ఫెన్సింగ్ వద్దకు రావడం, మరో సమావేశం సమీపంలో ఏకే-47తో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్‌కు భద్రతను భారీగా పెంచారు. తాజా పరిణామాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది.

## కేంద్రం అప్పగించిన బాధ్యతను

# సమర్థవంతంగా నిర్వర్తిస్తా

మొదటి పేజి తరువాయి

ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిషికాంత్ దుబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు.. రష్యా కీలక సూచన

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు తమ విభేదాలను పరిష్కరించుకునేందుకు చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని రష్యా సూచించింది. ఇదివరకే అమెరికా, చైనా వంటి దేశాలు ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, తాజాగా రష్యా కూడా ఈ జాబితాలో చేరింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని తాము ఆశిస్తున్నట్లు రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. "భారత్, పాకిస్థాన్ ప్రత్యక్షంగా శాంతి ఒప్పంద చర్చలు జరపాలి. ఈ విషయంలో ఇరు దేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. గతంలో 'ఆపరేషన్ సిందూర్' అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతుండటాన్ని అమెరికా స్వాగతించింది. ఇరు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని అనుసరించడాన్ని అభినందిస్తున్నామని అమెరికా అధికారులు వ్యాఖ్యానించారు. ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కూడా ఆకాంక్షించారు. మరోవైపు, భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించిన చైనా కూడా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను సమర్థించింది. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది.

### ఉగ్రవాదం పైనే... భారత్ స్పష్టీకరణ

ఈ అంతర్జాతీయ సూచనలపై భారత్ స్పందిస్తూ, పాకిస్థాన్‌తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, అయితే ఆ చర్చలు ప్రధానంగా ఉగ్రవాదం పైనే ఉంటాయని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో చర్చలకు పాకిస్థాన్ కూడా సుముఖత వ్యక్తం చేసింది. శాంతి స్థాపన కోసమే ఈ ప్రతిపాదన చేస్తున్నామని, అయితే కశ్మీర్ అంశాన్ని కూడా చర్చల్లో తప్పనిసరిగా చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

# ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. ఇవాళ సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

# దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

అమరావతి: భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పై అవగాహన పెంచుకోవాలని... మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : ఈనెల 19వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజధానిలో 58 అడుగుల
# పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు

మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు : రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహానికి సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహిస్తూ ఉండడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలోని పప్పుల వీధి ఎస్బిఎస్ కళ్యాణ మండపంలో శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమరజీవి 125వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి ఆయన నివాళులర్పించారు.. అనంతరం మంత్రి నారాయణను వ్యాపార సంఘాలు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అమరజీవి ఏవి జీవిత చరిత్ర అందర్నీ ఆకట్టుకుంది.. మంత్రి నారాయణ మాట్లాడారు అమరజీవి జయంతి ఉత్సవాలు 2025 మార్చి 16 నుండి 2026 మార్చి 16 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.. అమరజీవి గాందే వాదని తెలిపారు. మూడుసార్లు జైలుకు కూడా వెళ్లారని.. తెలుగు రాష్ట్రం కోసం 58 రోజుల నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులైన కొనియాడారు.. దళితుల ఆలయ ప్రవేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని.. అన్ని తరాలు గుర్తుపెట్టుకోవాల్సిన త్యాగశీలి అని ఆయన తెలిపారు.. అందులో ఆయన నెల్లూరు జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణం అని తెలిపారు.. రాజధాని లో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు.. 22 ఎకరాల్లో ఇండియాలో బెస్ట్ మార్కెట్ను తొమ్మిదో డివిజన్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ఆ మార్కెట్ కూడా పొట్టి శ్రీరాములు మార్కెట్ గా నామకరణం చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులందరూ మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచి చేసే టీడీపీకూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందడుగు

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి : ప్రజలకు మంచి చేస్తున్న టిడిపికూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం అమగొండ పాల్యంలో ఆదివారం జరిగిన గంగమ్మ జాతరకు హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులతో రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఒకపైపు సంక్షేమ పథకాలు,మరో వైపు అభివృద్ధి పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రధాన రాజధాని అమరావతి ,పోలవరం నిర్మాణం తో దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని పేర్కొన్నారు. అంతకు ముందు పుట్టపర్తి మండలం



బీడు పల్లి అభయాంజనేయ స్వామి దేవాలయం లో జరిగిన మేడా వారి వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి హాజరై నూతన వధూవరులు సాయివర్ధిని వెడ్స్ మణికంఠలను ఆశీర్వదించారు. మాజీ మంత్రి తోపాటు పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి ,సర్పంచ్ శ్రీనివాసులు ,నాగరాజు, పుల్లప్ప ,కృష్ణ ,కేశవ ,సూరి, స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.అక్కడి నుంచి ఆమడ గూరు మండలం పూలకుంట్లపల్లి లో మృతి చెందిన టీడీపీ కార్యకర్త హైదర్ వలీ 40 రోజుల దిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై ఆ కుటుంబాన్ని పరామర్శించారు. హైదర్ వలీ మృతి ఆ కుటుంబానికే కాకుండా టీడీపీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే కడప మహానాడు నిర్వహణ

జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అన్ని ఏర్పాట్లు పూర్తి

సమన్వయంతో పనిచేస్తున్న కడప టీడీపీ క్యాడర్

ప్రాంతాల వారీగా భోజన వసతులు

మహానాడు కమిటీల నియామకం

టార్గెట్ కంటే అధికంగా రాయలసీమ నుంచి జన సమీకరణ

5 లక్షల మంది వచ్చే అవకాశం : ఇన్చార్జి మంత్రి సవిత



కడప : చరిత్రలో నిలిచిపోయేలా మహానాడును నిర్వహిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే క్యాడర్, నాయకుల కోసం అన్ని వసతులూ సిద్ధం చేశామన్నారు. ఈ నెల 27, 28, 28 తేదీల్లో కడపలోని పబ్బావరంలో నిర్వహించే టీడీపీ మహానాడు ఏర్పాట్లపై ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా తన ఆధ్వర్యంలో టీడీపీ మహానాడు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. గతంలో నిర్వహించిన మహానాడు కంటే చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడును నిర్వహించడానికి కడప నాయకులు, కార్యకర్తల సమన్వయంతో, ఐక్యమంతో పనిచేస్తున్నారన్నారు. మూడో రోజుల పాటు నిర్వహించే మహానాడు కోసం అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేశామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలకు వీలుగా రూట్ మ్యాప్ రెడీ చేశామన్నారు. వసతుల వారీగా కమిటీలు నియమించామన్నారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన నాయకులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తమ ప్రాంతంలో, బీటెక్ రెడ్డి ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి అనంతపురం, సత్యసాయి జిల్లా టీడీపీ క్యాడర్ కు పులివెందులలో భోజన సదుపాయలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంత నాయకులకు కూడా మూడ్రోజుల పాటు అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎక్కడికెక్కడ ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు కలుగుకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. రాయలసీమ నాయకులు తమకు ఇచ్చిన టార్గెట్ మేరకంటే అదనంగా జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాంత నాయకులు తమ టార్గెట్ మేర జనసమీకరణ చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత కోరారు. అంతకుముందు పబ్బావరంలో మహానాడు నిర్వహించే ప్రాంతాన్ని మంత్రులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

### 5 లక్షల మంది వచ్చే అవకాశం

44వ టీడీపీ మహానాడుకు అయిదు లక్షల మంది క్యాడర్ వచ్చే అవకాశముందని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తెలిపారు. తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమ నుంచి మూడు లక్షల వరకూ జన సమీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కడపలో మహానాడు నిర్వహణకు నిర్ణయించిన సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. మహానాడు విజయవంతానికి 13 కమిటీలు నియమించామన్నారు. టీడీపీతోనే రాయలసీమ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇదే విషయం చరిత్ర చూస్తే తెలుస్తుందని మంత్రి తెలిపారు. మహానాడు వేదికగా రాయలసీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు మరిన్ని వరాలు కురిపించే అవకాశముందని మంత్రి సవిత వెల్లడించారు.

# గ్రామ పొలితో ముగిసిన శ్రీ నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు

చివరి రోజు వైభవంగా సాగిన కార్యక్రమాలు

మూడు గ్రామాల్లో విందు భోజనాలతో సందడి వాతావరణం

వెంకటాపురంలో భారీ స్థాయిలో విందు ఏర్పాటు చేసిన

ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్

అతిథులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే సునీత,

శ్రీరామ్, సిద్దార్థ



రాప్తాడు : ఐదు రోజులపాటు ఎంతో వైభవంగా సాగిన శ్రీ దుర్గమాంబ జాతర మహోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. చివరి రోజు గ్రామ పొలి కార్యక్రమంతో వేడుకలు ముగిసాయి. దాదాపు 64 ఏళ్ల తర్వాత శ్రీ నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు నిర్వహించడం ఇదే తొలిసారి. సుమారు నెలరోజుల పాటు మూడు గ్రామాల ప్రజలు ఎంతో కష్టపడి ఏర్పాట్లు చేశారు. ఐదు రోజులపాటు దుర్గమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, పోతురాజుల స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం కూడా వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ స్వయంగా దగ్గరుండి ఈ జాతర మహోత్సవాల్ని నిర్వహించారు. ప్రతి కార్యక్రమంలోనూ పరిటాల కుటుంబం పాల్గొంటూ నసనకోట, వెంకటాపురం, గంగంపల్లి గ్రామాల ప్రజలను ఐక్యం చేసి జాతర మహోత్సవాలను నిర్వహించారు. చివరి రోజు గ్రామ పొలి అనంతరం మూడు గ్రామాల్లో విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చాలా ఏళ్ల తర్వాత జాతర మహోత్సవం జరగడంతో ప్రతి ఇంట్లోనూ బంధువుల సందడి కనిపించింది. వెంకటాపురంలో భారీ స్థాయిలో విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, సిద్దార్థ స్వయంగా అథితులకు భోజనం వడ్డించారు. కర్ణాటకకు చెందిన మాజీ మంత్రి వెంకటరమణప్ప, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ తో పాటు పలువురు ప్రముఖులు కూడా చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. 800 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఆలయ విశిష్టతను తెలిపే విధంగా ఈ జాతర మహోత్సవాలు జరిగాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. నెలరోజుల పాటు




కష్టపడ్డ ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇకనుంచి జాతర మహోత్సవాలు తరచుగా జరుగుతుంటాయని వారు వెల్లడించారు. దుర్గమాంబ ఆశీస్సులతో మూడు గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు



ఆకాంక్షించారు...

# గ్రూప్-1పై పోరాటం ఆగదు

గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్తుంటే.. కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిన సంక్షేమ సర్కారును తీసుకొస్తారేమోనని ప్రజలంతా ఆశించారు. కానీ, రేవంత్‌రెడ్డి నేతృతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను కాలదన్ని తెలంగాణలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ రాజ్యాన్ని తీసుకొచ్చింది. ఈ నయా ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ విధ్వంసం జరుగుతున్నది. ప్రశ్నించినవారిపై దాడులు, అక్రమ కేసులు, నిర్బంధాలు నిత్యకృత్యమయ్యాయి. తాజాగా టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పోస్టుల భర్తీలో జరిగిన అవకతవకలపై ప్రశ్నించిన నాపై కేసు పెట్టారు. గ్రూప్-1 పోస్టుల భర్తీలో జరిగిన తప్పులను ఎత్తిచూపిన నెల తర్వాత కేసు పెట్టడం రేవంత్ సర్కారుకే చెల్లింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదిలోనే 2 లక్షలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఆ పార్టీ నాయకులు ఎన్నికలకు ముందు ఊరూరా ఊదరగొట్టారు. యువత, నిరుద్యోగుల భుజాలపై మూడు రంగుల జెండాలను మోపి, వారి కష్టాన్ని నిచ్చెనగా మార్చుకొని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కొలువయ్యిండు. ఏరు దాటే దాక ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడ మల్లన్న అన్నట్టుగా అవసరం తీరాక తెప్ప తగలేశారు. కాంగ్రెస్ జెండాలు మోసి మోసి యువత భుజాలపై అయిన పుండ్లపై కారం చల్లారు. కొత్త గా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోగా.. దేశంలో ఎక్కడా లేని విధంగా కొలువులు వద్దని ధర్నాలు, రాస్తారోకోలు రాష్ట్ర యువత చేస్తున్నారని ఊరూవాడా చాటింపు వేస్తున్నారు. అంతకుముందు నిరుద్యోగ భృతి వట్టి మాటేనని ఉపముఖ్యమంత్రి భట్టి తేల్చేశారు. భారీ గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పి, గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 503 పోస్టులకు 60 పోస్టులను కలిపి తమ ఘనతగా ప్రచారం చేసుకున్నది. క్రెడిట్‌ది ఏముందిలే.. యువతకు కొలువులు వస్తే చాలని అనుకున్నాం. కానీ, కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి, పోస్టులు పెంచుతామని చెప్పి.. పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించలేకపోయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం, టీజీపీఎస్సీ ఉదాసీనత కారణంగా గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదటి నుంచి తప్పులతడకగా మారింది. లక్షల మంది అభ్యర్థులు రాసే నీట్, ఎప్‌సెట్ లాంటి పరీక్షలకే బయోమెట్రిక్ పద్ధతిని అమలు చేస్తుండగా, వేల మంది మాత్రమే రాసిన గ్రూప్-1 పరీక్షకు మాత్రం బయోమెట్రిక్ హాజరు లేకపోవడం విస్మయం కలిగిస్తున్నది. నోటిఫికేషన్‌లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని టీజీపీఎస్సీ స్పష్టంగా పేర్కొన్నది. కానీ, ఆ తర్వాత తమ అస్మదీయులకు అయాచిత లబ్ధి చేకూర్చేందుకే బయోమెట్రిక్‌ను బుట్టదాఖలు చేసింది. అందుకే పరీక్ష ముగిసిన వెంటనే 21,075 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్న టీజీపీఎస్సీ.. ఆ తర్వాత 10 మందిని అక్రమ మార్గంలో చేర్చింది. ఆ పదిమంది పెరగడం నిజమేనని హైకోర్టు సాక్షిగా అంగీకరించిన టీజీపీఎస్సీ.. వారు ఏ






ప్రాతిపదికన పెరిగారనే విషయంపై మాత్రం నోరు మెదపడం లేదు. అంతేకాదు, 20,161 మంది పరీక్షలు రాసినట్టుగా ఒకానొక సమయంలో అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నది. హాల్‌టికెట్ల విషయంలోనూ అనుమానాలకు తావిచ్చే విధంగా గందరగోళం సృష్టించింది. ప్రిలిమ్స్‌కు ఒక హాల్ టికెట్, మెయిన్స్‌కు మరో హాల్‌టికెట్ ఇవ్వడం వెనుక కూడా ఏదో కుట్ర దాగి ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 మహిళా కళాశాలల్లో గ్రూప్-1 పరీక్షలు జరగగా.. కోఠిలోని ఐలమ్మ మహిళా కళాశాల పరీక్షా కేంద్రంలో మాత్రమే ప్రత్యేకంగా మహిళా అభ్యర్థులను కేటాయించారు. ఇక్కడ రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా సుమారుగా 563 మంది పరీక్ష రాసినట్టు తెలుస్తున్నది. అయితే, ఎక్కడా లేని విధంగా ఈ ఒక్క పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసినవారిలో సుమారు 10 శాతం మంది అభ్యర్థులు గ్రూప్-1 కొలువులను కొల్లగొట్టారు. ఈ ఒక్క పరీక్షా కేంద్రం నుంచి సుమారు 60-70 మంది వరకు సెలక్ట్ అవ్వగా, ఇతర ప్రాంతాల్లోని 40కి పైగా పరీక్షా కేంద్రాల నుంచి ఒక్కరు కూడా సెలక్ట్ కాకపోవడం విడ్డూరం. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలు కూడా ఐలమ్మ పరీక్షా కేంద్రంలోనే పరీక్ష రాశారు. ఆమె ఎస్టీ క్యాటగిరీలో టాప్ ర్యాంకు సాధించారు. ఈ విషయాన్ని నేను గత నెలలో ప్రెస్‌మీట్ పెట్టి ప్రస్తావించాను. అప్పుడు ఎక్కడో కూడా కులాన్ని కించపరచలేదు. కానీ, కుట్రపూరితంగా నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. గ్రూప్-1 టాపర్లలో చాలామంది ఒకే పరీక్షా కేంద్రంలో, అందులోనూ ఒకే గదిలో పరీక్ష రాసినట్టు అనుమానాలు ఉన్నాయి. అంతేకాదు, హాల్‌టికెట్ నెంబర్‌లోని చివరి ఒక్క అంకె తేడాతో ఒకరి వెనుక ఒకరు కూర్చున్న చాలామంది అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం కూడా అనుమానాలకు తావిస్తున్నది. మరోవైపు తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. సుమారు 7,800 మంది తెలుగు మీడియం అభ్యర్థులు పరీక్ష రాయగా, 10 శాతం కూడా సెలక్ట్ కాకపోవడం వెనక గల కారణం ఏమిటి? అదే సమయంలో 9 మంది ఉర్దూ మీడియం అభ్యర్థులు పరీక్ష రాయగా, వారిలో ఏడుగురు ఎలా సెలక్ట్ అయ్యారు? దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి? టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాన్ని భ్రష్టు పట్టించారు. అందుకే నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి పరీక్షలు జరిగి, ఫలితాల విడుదల వరకు అన్నింటా అవకతవకలు చోటుచేసుకున్నాయి. గ్రూప్-1 కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. పేద విద్యార్థుల తరఫున ప్రశ్నిస్తుంటే ప్రభుత్వ పెద్దలు ఉలిక్కిపడుతున్నారు. ఆ తప్పుల నుంచి తప్పించుకునేందుకే కేసులు పెడుతున్నారు. నిర్బంధాలకు, కేసులకు భయపడకుండా గతంలో ఎన్నోసార్లు పేదలకు అండగా నిలబడ్డా. ఎన్నెన్నో కేసులను ఎదుర్కొన్నా. ఇప్పుడు పేదల విద్యార్థుల కోసం చేస్తున్న పోరాటంలో నమోదైన ఈ కేసు నాకు దక్కిన మరో ఆభరణం లాంటిదే. ఎన్ని కేసులు పెట్టినా అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా. పేద విద్యార్థుల తరఫున నా గళం వినిపిస్తూనే ఉంటా.

# 'నామినీలు తప్పనిసరి'




బ్యాంక్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు, లాకర్లు ఇక నుంచి కచ్చితంగా నామినీలు తప్పనిసరి చేయాలని బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ తాజాగా ఆదేశించింది. దేశవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో బ్యాంక్ ఖాతాలకు నామినీలు లేరని, వెంటనే పాత, కొత్త ఖాతాలకు కచ్చితంగా నామినీ ఉండాల్సిందేనని శుక్రవారం ఆదేశించింది. డిపాజిటర్ మరణించిన వారి కుటుంబీలకు ఆయా డిపాజిట్లను సమర్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో చాలా డిపాజిట్ ఖాతాలకు నామినీలు లేరని సెంట్రల్ బ్యాంక్ గుర్తించింది. మరోవైపు, బ్యాంక్ ఖాతాకు సంబంధించి లావాదేవీలకోసం '1600ఎక్స్ఎక్స్' ఫోన్ నంబర్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సెంట్రల్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక మోసాలను నియంత్రించడానికి ఈ సరికొత్త నంబర్‌ను ప్రవేశపెట్టింది ఆర్బీఐ. అలాగే ప్రమోషనల్ కోసం బ్యాంకులు, ఇతర రెగ్యులేటెడ్ సంస్థలు 140ఎక్స్ఎక్స్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.

# ఈవీ రేసులో సుజుకి ఎక్స్‌పోలో ఈ-యాక్సెస్ ఇవీ స్పెషిఫికేషన్స్






ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్స్ రేసులోకి ఎంటరైంది. తాజాగా ఈ-యాక్సెస్ స్కూటర్ ఆవిష్కరించింది. దాంతోపాటు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో తొలి రోజు న్యూ యాక్సెస్ 125 స్కూటర్, గిక్సర్ ఎస్ఎఫ్ 250 ఫ్లెక్స్ ఫ్యుయల్ మోటారు సైకిల్ ఆవిష్కరించింది. 3.07కిలోవాట్ల ఎల్ఐపీ బ్యాటరీతో వస్తున్న ఈ-యాక్సెస్ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 95 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటలకు 71 కి.మీ దూరం వెళుతుంది. పోర్టబుల్ చార్జర్ సాయంతో 6.42 గంటల్లో, ఫాస్ట్ చార్జర్‌తో 2.12 గంటల్లో చార్జింగ్ అవుతుంది. రెండు రైడింగ్ మోడ్స్, మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ స్కూటర్. దీని ధర రూ.1.20 లక్షల నుంచి రూ.1.40 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎకో, రైడ్ ఏ, రైడ్ బీ మోడ్స్‌లో లభిస్తుందీ స్కూటర్. సైడ్ స్టాండ్ ఇంటర్ లాక్ సిస్టమ్ టిప్ ఓవర్ డిటెక్షన్, కీ ఫ్యాబ్ బేస్డ్ రిమోట్ వెహికల్ లాకింగ్ / అన్ లాకింగ్, మల్టీ ఫంక్షన్ స్టార్టర్ స్విచ్, కలర్ టీఎఫ్‌టీ ఎల్‌సీడీ స్క్రీన్, సుజుకి రైడ్ కనెక్ట్ ఈ-యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ ఉంటుంది. త్రీ డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లు %-% మెటాలిక్ మ్యాట్ బ్లాక్ నం.2/ మెటాలిక్ మ్యాట్ బోర్డియక్స్ రెడ్, పెరల్ గ్రేస్ వైట్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే, పెరల్ జేడ్ గ్రీన్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో ఆవిష్కరించిన తర్వాత దీని ధరను ప్రకటిస్తామని సుజుకి మోటార్ ఇండియా తెలిపింది.

# విప్రోలో 12 వేల ఉద్యోగాలు

దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ విప్రో భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకోవడానికి సిద్ధమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 10-12 వేల మంది ఫ్రెషర్లను రిక్రూట్ చేసుకోనున్నట్లు ప్రకటించింది. గడిచిన రెండు త్రైమాసికాలుగా భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థ..మూడో త్రైమాసికంలో 1,157 మంది సిబ్బంది తగ్గారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,32,732కి పరిమితమైనట్లు ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి త్రైమాసికంలో 2,500-3,000 మంది ఫ్రెషర్లు ఆన్‌బోర్డ్‌లో ఉంటున్నారని కంపెనీ మానవ వనరుల ప్రతినిధి సౌరభ్ గోవిల్ తెలిపారు. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,354 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 24.4 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం స్వల్పంగా పెరిగి రూ.22,319 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది.

# స్పోర్టీ లుక్‌తో కియా ఈవీ6.. బుకింగ్స్ షురూ..ధరెంతంటే..?!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా శుక్రవారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 లో కియా తన న్యూ ఈవీ6 కారును ఆవిష్కరించింది. న్యూ ఈవీ6 కార్ల కోసం బుకింగ్స్ కూడా ప్రారంభం అయ్యాయి. ఈ కారు ధర రూ.60.97 లక్షల నుంచి రూ.65.95 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉంటుందని తెలుస్తోంది. తొలిసారి 2022లో ఈవీ6 (%జుం%6) కారును కియా ఆవిష్కరించింది. తాజాగా రీ ఫ్రెష్డ్ వర్షన్ పలు మార్పులతో తీసుకొస్తున్నది. గతేడాది మే నెలలో అప్‌డేటెడ్ వర్షన్ కారు దక్షిణ కొరియాలో ఆవిష్కరించింది. న్యూ బ్యాటరీ ఆప్షన్‌తోపాటు ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, ఫీచర్లు జత చేశారు. దేశీయంగా కంప్లీట్‌లీ బిల్ట్ యూనిట్ (సీబీయూ)గా లభిస్తుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు అడాస్ 2.0, 27 అడ్వాన్స్ సేఫ్టీ, డ్రైవర్ అసిస్టెన్స్ ఫీచర్లతో వస్తోంది. సిటీలో ప్రయాణానికి వీలుగా ఫ్రంట్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్ (ఎఫ్‌సీఏ), పెడెస్ట్రియన్, సైకిలిస్ట్, జంక్షన్ టర్నింగ్ సినారియోస్, న్యూ లేన్ చేంజ్ అసిస్ట్, ఏవాసింగ్ స్టీరింగ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఈవీ కొల్లిషన్ సేఫ్టీ, స్ట్రక్చరల్ రిజిడిటీ, ప్రయాణికుల రక్షణను మెరుగు పరుస్తాయి. స్పోర్టియర్ డిజైన్‌తో ఈవీ6 వస్తోంది. స్టార్ మ్యాప్ లైటింగ్ విత్ కనెక్టెడ్ డీఆర్ఎల్స్, జీటీ-లైన్ ఫ్రంట్ బంపర్, గ్లోసీ 19-అంగుళాల వీల్స్, స్టార్ మ్యాప్ ఎల్ఈడీ రేర్ ల్యాంప్స్ ఉంటాయి. డబుల్ డీ-కట్ స్టీరింగ్ వీల్‌తోపాటు ప్రీమియం క్యాబిన్ ఉంటుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు రీ డిజైన్డ్ ఫ్రంట్ గ్రిల్లె, రీఫ్రెష్డ్ లుక్ బంపర్ ఫీచర్లు, న్యూలీ 20-అంగుళాల స్టైల్డ్ బ్యాక్ అండ్ 19- సిల్వర్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. రేర్‌లో స్లీక్ ఫుల్ విడ్త్ ఎల్ఈడీ లైట్ బార్ ఉంటాయి. 84కిలోవాట్ల బ్యాటరీ వస్తున్న కియా ఈవీ6 కారు సింగిల్ చార్జింగ్‌తో 650 కి.మీ పై చిలుకు దూరం ప్రయాణిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 325 పీఎస్ పవర్, 605 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఆల్ట్రా ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతుగా ఉంటుందీ కారు. 350కిలోవాట్ల డీసీ చార్జర్ సాయంతో కేవలం 18 నిమిషాల్లో 10-80శాతం చార్జింగ్ అవుతుంది.

**కియా ఈవీ9 ప్రదర్శన**

కియా ఇండియా తన ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారు ఈవీ9 (%జుం%9) ని కూడా ప్రదర్శించింది. 99.8 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, ఆల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యం, సింగిల్ చార్జింగ్‌తో 561 కి.మీ దూరం ప్రయాణించగల సామర్థ్యం ఉంటుంది. కియా కనెక్ట్ 2.0, ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) అప్డేట్స్, ఫ్యూచరిస్టిక్ డిజిటల్ డిజైన్, 27 అడాస్ ఫీచర్లు, 10- ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ ఉంటాయి. వీటితోపాటు కియా సిరోస్, కియా ఇండియా ఈ %-% విజన్ కాన్సెప్ట్ ప్రదర్శించింది.

# మార్కెట్లోకి హీరో ఎక్స్‌పల్స్ 210.. రూ.1.75లక్షలు..!



ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో శుక్రవారం తన హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్‌ని ఆవిష్కరించింది. దీని ధర రూ.1,75,800 పలుకుతుంది. ఎక్స్‌పల్స్200 మోటార్ బైక్ స్థానే ఎక్స్‌పల్స్ 210 మోటారు సైకిల్‌ను ఆవిష్కరిస్తున్నారని భావిస్తున్నారు. తొలిసారి గతేడాది ఈఐసీఎంఏ-2024లో ఈ మోటార్ సైకిల్ ఆవిష్కరించారు. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ న్యూ210సీసీ, లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఇది గరిష్టంగా 24.6బీహెచ్‌పీ విద్యుత్, 20.7ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తోంది. జాతీయ రహదారులు, నగరాల్లో ఈ మోటారు సైకిల్ బాగా పని చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ మోటార్ సైకిల్‌కంటే స్మూత్‌నెస్, ఫిట్‌నెస్‌తో ఉంటుంది. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ సర్క్యులర్ ఎల్ఈడీ యూనిట్, ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్లు, న్యూ ట్రాన్స్‌పరెంట్ విజర్, డ్యుయల్ స్పోర్ట్ డిజైన్, బీక్ లైక్ ఫ్రంట్ గార్డ్, ఫ్లాట్ సీట్, నకిల్ గార్డ్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. టర్న్ బై టర్న్ నేవిగేషన్, కాల్ అలర్ట్స్ నోటిఫికేషన్ల కోసం స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీతోపాటు 4.2 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, ఎల్ఈడీ ఇల్యూమినేషన్ ఉంటాయి. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ లాంగ్ ట్రావెల్ ఫ్రంట్ ఫోర్క్స్, మనోసాక్ ఉంటాయి. ఫ్రంట్‌లో 210ఎంఎం సస్పెన్షన్ ట్రావెల్ ఫోర్క్, రేర్‌లో 205 ఎంఎం బ్రేక్ ఉంటాయి. ఫ్రంట్ అండ్ రేర్‌లో డిస్క్ బ్రేక్ డ్యూటీస్ ఉంటాయి. ఆఫర్ మీద స్విచ్ఛబుల్ డ్యుయల్ చానెల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, 220ఎంఎం అండ్ అడ్జస్టబుల్ హ్యాండిల్ బార్ ఉంటుంది.

# జ్యువెల్లర్స్ వ్యాపారుల నుంచి డిమాండ్ ఆల్‌టైం గరిష్టానికి బంగారం ధరలు




దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78,802 వరకూ పెరిగి ముగింపు సమయానికి రూ.78,800లకు చేరుకుందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్‌గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్‌లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది. అంతర్జాతీయంగా, కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 21.10 డాలర్లు (0.77 శాతం) తగ్గి 2,729.80 డాలర్లకు చేరుకుంది. యూఎస్ హౌసింగ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ డేటా రానున్న నేపథ్యంలో ఔన్స్ బంగారం ధర 2,750 డాలర్ల దిగువకు పడిపోయిందని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ కాయ్నాత్ చెయిన్‌వాలా తెలిపారు. ఎకనమిక్ డేటా బలహీన పడితే ఈ ఏడాది మూడు లేదా నాలుగు సార్లు వడ్డీరేట్లు తగ్గించే అవకాశం ఉందని యూఎస్ ఫెడ్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ చెప్పారు. వడ్డీరేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయన్నారు. మరోవైపు, కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో 1.47 శాతం తగ్గి ఔన్స్ వెండి ధర 31.26 డాలర్లకు చేరుకుంది.

# భారీగా పతనమైన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 625.871 బిలియన్ డాలర్లకు పరిమితం



భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం తెలిపింది. ఈ నెల మూడో తేదీతో ముగిసిన వారంలోనూ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.693 బిలియన్ డాలర్లు పతనమై 634.585 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. గత కొన్ని వారాలుగా ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. అంతర్జాతీయంగా ఫారెక్స్ మార్కెట్లో అనిశ్చితి నెలకొన్నప్పుడు రూపాయి విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో డాలర్లు విక్రయిస్తున్నది. 2024 సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వు నిల్వలు రూ.704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారిన్ కరెన్సీ అసెట్స్ 9.469 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 536.011 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బంగారం రిజర్వు నిల్వలు 792 మిలియన్ డాలర్లు క్షీణించి 67.883 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్ఎస్).. 33 మిలియన్ డాలర్లు పడిపోయి 17.781 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4 మిలియన్ డాలర్లు పతనమై 4.195 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది.

# ఇన్ఫోసిస్ నారాయణ మూర్తికి షాక్ భారీగా తగ్గిన సంపద



వారానికి 70 గంటల పని దినాన్ని సిఫార్సు చేసిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి శుక్రవారం భారీ నష్టాన్ని చవిచూశారు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ షేర్లలో దాదాపు 6% పతనమయ్యాయి. ఈ క్రమంలో ఇతర ఐటీ రంగ స్టాక్‌లు, సెన్సెక్స్, నిఫ్టీ వంటి కీలక సూచీలపై ప్రభావం చూపడమే కాకుండా, కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబ సభ్యుల సంపదపై కూడా ప్రభావం పడింది.

**ఈ కారణంగా..**

ఇదే సమయంలో బీఎస్ఈలో ఇన్ఫోసిస్ షేర్లు 5.89% తగ్గి రూ. 1,812.70 వద్ద ముగిశాయి. కంపెనీ బలమైన 3 ఫలితాలను నమోదు చేసిన తర్వాత ఈ తగ్గుదల కనిపించింది. ఇందులో 1.7% ఆదాయ వృద్ధి ఉంది. అయితే విశ్లేషకుల ప్రకారం ఈ వృద్ధి ప్రధానంగా పాస్-త్రూ ఆదాయం, ఇన్-ఆర్గానిక్ సహకారం నుంచి వచ్చిందని నమ్ముతున్నారు. అయితే ప్రధాన వ్యాపారంలో మాత్రం ఎటువంటి వృద్ధి కనిపించలేదు. ఇన్ఫోసిస్ తన ఉత్పత్తుల స్థాయిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, నూతన వ్యాపార ఒప్పందాలు లేకపోవడం, పెట్టుబడిదారులలో అనిశ్చితి కలిగించడం, భారీగా వృద్ధి అవకాశాలు లేకపోవడం వంటి విషయాలు ఇన్ఫోసిస్ పెట్టుబడులకు ప్రతికూలంగా మారాయి.

**ఎంత తగ్గిందంటే..**

సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి మూర్తి కంపెనీలో 0.40% వాటాను కలిగి ఉండగా, ఆయన భార్య సుధా మూర్తి 0.92% వాటాను కలిగి ఉన్నారు. ఆయన కుమారుడు రోహన్ మూర్తి, కుమార్తె, మాజీ బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునక్ భార్య అక్షత మూర్తి వరుసగా 1.62%, 1.04% వాటాను కలిగి ఉన్నారు. ఆయన మనవడు ఏకగ్రహ మూర్తి కూడా 0.04% వాటాను కలిగి ఉన్నాడు. ఈ క్రమంలో మూర్తి కుటుంబం మొత్తం 4.02% వాటాను కలిగి ఉంది. దీని విలువ గురువారం దాదాపు రూ. 32,152 కోట్లు ఉండగా, శుక్రవారం షేర్లు పడిపోయిన తర్వాత ఇది రూ. 30,300 కోట్లకు పడిపోయింది. ఫలితంగా కుటుంబ సంపదకు రూ.1,850 కోట్లు తగ్గిపోయింది.

**క్షీణత ఎందుకు సంభవించింది?**

3లో పెద్ద ఒప్పందాలు లేకపోవడం, 26లో రెండంకెల వృద్ధి అవకాశాలపై అనిశ్చితి పెట్టుబడిదారుల ఆందోళనలను పెంచింది. ఈ నేపథ్యంలో 25 కి మెరుగైన ఆదాయ మార్గదర్శకత్వం ఉన్నప్పటికీ, 4 లో కాలానుగుణ బలహీనత, మూడో పక్ష ఆదాయాలలో క్షీణత వచ్చింది. దీంతో ఇది ఖర్చు తగ్గించే ఒప్పందాలపై ప్రభావం చూపిందని ఇన్ఫోసిస్ యాజమాన్యం తెలిపింది. అయితే వారు ప్రస్తుతం, రిటైల్ రంగాలలో మెరుగుదల సంకేతాలను చూస్తున్నారు. ఇది భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పవచ్చు. ఈ రెండు రంగాలలో జాగ్రత్తగా పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. అలాగే విచక్షణా వ్యయంలో పెరుగుదల, బహుళ పరిమాణ రంగాలలో పెరుగుదల భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

## అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యత గల భోజనమును అందించండి. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్.



ధర్మవరం : ధర్మవరంబీ పట్టణములో ఉన్నటువంటి రెండు అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యత గల భోజనమును, అల్పాహారమును తప్పక అందించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేశా రు. తదుపరి అన్నా క్యాంటీన్ లో ఉన్నటువంటి పదార్థాలను వారు పరిశీలించారు. అల్పాహారం నాణ్యతగా ఉందా? లేదా? అని కూడా రుచి చూశా రు. మున్సిపల్ ఆఫీస్ ద్వారా వాటర్ సక్రమంగా పంపిణీ అవుతోందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ విషయంలో అన్నా క్యాంటీన్ సిబ్బంది శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం క్యాంటీన్లో టిఫిన్ తింటున్న వ్యక్తులతో నేరుగా మాట్లాడి, నాణ్యత ఎలా ఉంది? అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించాలి.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.. ఫైరోజా బేగం.




ధర్మవరం :ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించే విధంగా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజ్ బేగం తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా పట్టణంలోని సాయి నగర్, దుర్గా నగర్, కొత్తపేట, గాంధీ నగర్, శివానగర్లలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్లను తనిఖీ చేశారు. తదుపరి పలు రికార్డులను, హాజరు పట్టికను వారు పరిశీలించారు. తదుపరి వారు మాట్లాడుతూ ఎన్ సి డి సి డి సర్వేలపై నూరు శాతం పూర్తిగా సకాలంలో చేయాలని తెలిపారు. ఎమర్జెన్సీ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ,మందుల స్టాక్ రికార్డ్స్, వ్యాధి నిరోధక టీకాల నిల్వల పై శ్రద్ధ కనపరచాలని తెలిపారు. అక్కడకు వచ్చిన రోగులతో వైద్య చికిత్సల పట్ల ఆరా తీశారు. రోగులకు వైద్యం అందించుటలో నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలు తప్పవని కూడా వారు హెచ్చరించారు. సమయపాలన, విధులను సేవాభావంతో నిర్వర్తించుట, ఆయా అర్బన్ హెల్త్ సెంటర్లు మంచి గుర్తింపు తెచ్చేలా, సమన్వయంతో అధికారులు సిబ్బంది పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. సెల్వియా సాల్మన్, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయానికి భోజనం ప్లేట్లు వితరణ




పులివెందుల : స్వయంభు శ్రీ కోన గవేశ్వర స్వామి క్షేత్రం నందు మహా శివరాత్రి రోజున స్వామివారిని తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజక వర్గం ఇన్చార్జి రవీంద్రనాథ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి మరియు నలుమూలల నుండి అశేష భక్త జన వాహిని స్వామివారి దర్శించు కోవడం జరిగింది. శ్రీనివాస రెడ్డి ఆలయానికి భోజనం ప్లేట్లు ఇవడం జరిగింది. శివరాత్రి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ఆలయ కమిటీ వారు ధన్యవాదములు తెలియచేయడం జరిగింది. ఇలాంటి మరెన్నో శివరాత్రులు ఇకడే జరుపుకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కూలిన కాంపౌండ్ గోడ - కుప్పకూలిన విద్యుత్తు స్తంభం

### - కాలిపోయిన ఫ్రిజ్ లు, కూలర్లు, కంప్యూటర్లు- పట్టించుకోని అధికారులు



పులివెందుల : పులివెందుల పట్టణంలోని మున్సిపాలిటీ రికవరీ సెంటర్ సమీపంలోని సదాశివారెడ్డి హాస్పిటల్ ప్రక్కన కాంపౌండ్ వాల్ ప్రమాదవశాత్తు కూలిపోయింది. అక్కడే ఉన్న వ్యక్తి విస్టా కారు కూడా నేల వాలింది. దీంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లలో కూలర్లు, ఫ్రిడ్జ్ లు, కంప్యూటర్లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ఈ విషయాన్ని స్థానికులు, మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు.

## సిరిబండి లాగుతూ అపశృతి వ్యక్తి మృతి



పులివెందుల : పులివెందుల మండలం తుమ్మలపల్లె గ్రామంలో గంగమ్మ తిరుణాల సందర్భంగా సిరి బండి లాగుతున్న సమయంలో అపశృతి సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. బండి గాను ఎక్కడంతో నడుములు విరిగి తీవ్ర గాయాలతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందడం జరిగింది.గత సంవత్సరం కూడా అపశృతి అప్పుడు కూడా ఓ వ్యక్తి మృతి భారీగా భక్తులు గ్రామస్తులు రావడంతో చోటు చేసుకున్న ఘటన తీవ్ర కళకలాని రేపుతోంది

## జివి రెడ్డిని కలిసిన టిడిపి యూత్




వేంపల్లె .. : ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ జివి రెడ్డిని వేంపల్లెకు చెందిన టిడిపి యూత్ నాయకులు కలిశారు గురువారం హైదరాబాద్ లో ఉన్న ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ జివి రెడ్డిని టిడిపికి చెందిన యూత్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పులివెందులలో టిడిపి పరిస్థితిపై మాజీ ఛైర్మన్ జివి రెడ్డి దృష్టికి తెచ్చారు. టిడిపి పార్టీ కోసం పని చేసిన చాలా మంది యూత్ ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారని వారందరని ఆదుకోవాలని కోరారు. కష్టపడిన వారికి గుర్తింపు ఇచ్చే విధంగా పార్టీ దృష్టికి తమరు తీసుకోవాలని కోరారు. ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ ను కలిసిన వారిలో టిడిపి యూత్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్యామ్ బాబు, శ్రీనువాసులు రెడ్డి పాల్గొన్నారు.

# ఆలయ విమాన గోపురానికి పాగాలంకరణ

(శివ నామస్మరణతో మార్మోగిన శ్రీశైల క్షేత్రం)

(అశేష భక్తజన వాహిని మధ్య భక్తిశ్రద్ధలతో పాగాలంకరణ, లింగోద్భవ మహన్యాస రుద్రాభిషేకం)

(రమణీయం...కమనీయం... నయనానందకరంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శ్రీశైలం ఎమ్మెల్యే)




శ్రీశైల : శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీ మల్లికార్జున స్వామివారికి పాగాలంకరణ ఘనంగా ముగిసింది. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలమహాక్షేత్రంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం లింగోద్భవం సమయంలో చీరాల వాస్తవ్యులు పృధ్వి వెంకటేశ్వర్లు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున అమ్మ వార్లను తలుచుకుంటూ స్వామివారికి పాగా చుట్టి అలంకరించారు. రోజుకు మూర చొప్పున నేత నేస్తూ 365 రోజులు పాటు తయారు చేసిన పాగాను స్వామివారికి సమర్పించి ఆలయ సాంప్రదాయబద్ధంగా పాగాను అలంకరించారు. ఈ పాగాలంకరణ ఘట్టం దాదాపు గంటన్నర పాటు జరిగింది. ఈ ఘట్టంలో భక్తులు శివనామస్మరణతో శ్రీశైల మహా పుణ్యక్షేత్రం మారుమోగింది. అనంతరం రమణీయం... కమనీయం గా నయనానందకరంగా నాగలకట్ట సమీపంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల కల్యాణ తంతు వైభవోపేతంగా సాంప్రదాయ రీతిలో జరిగింది. అశేష భక్త జనవాహిని మధ్య కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. ఈ ఉత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శ్రీశైల దేవస్థానం బ్రహ్మోత్సవాల చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి

వేంపల్లె .. : సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి మక్కువ పెంచుకొని ప్రయోగాలు చేపట్టాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి బాల బయన్న పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో శాస్త్రవేత్తల పాత్ర చాలా గొప్పది అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని అవలంభిచడం ద్వారానే సమాజం అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. కొంతమంది మోసగాళ్లు సైన్స్ మ్యాజిక్ ప్రయోగాలు చేస్తూ మాయలు, మహత్యాల పేరుతో ప్రజలను మోసాలను చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని విద్యార్థులను కోరారు. కంప్యూటర్ యుగంలో మూఢనమ్మకాలను నమ్మరాదని చెప్పారు. జన విజ్ఞాన వేదిక నాయకురాలు వై ఆరుణ, పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలు ప్రశ్నించే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ విధానాల్లో అనుభవించాలే తప్ప మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఆలోచనా సరళిని పెంపొందించుకోవాలని కోరారు. అసత్యాన్ని సత్యంగా నిరూపించేదే సైన్స్ అన్నారు. ప్రస్తుతం విద్యా విధానంలో మార్పులు రావాలని కోరారు. అనంతరం మూఢ నమ్మకాలతో ప్రజలకు ఎలా మోసం చేస్తున్నారో అనే విషయాలపై మ్యాజిక్ ప్రక్రియలను విద్యార్థుల చేత చేయించారు. అలాగే ఐస్ గడ్డమీద పాలకుండ పెట్టి పాలను పొంగించారు. అలాగే సలసలా కాగే నూనెలో నుంచి కాలే బజ్జీలను ఖాళీ చేత్తోనే బయటికి తీశారు. ఈ ప్రక్రియలలో వాటి వెనక ఉన్నది అంతా సైన్స్ అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు డి. శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలి

### ఆర్జీయూకేటీ విసి విజయ్ కుమార్



వేంపల్లె . : ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ఆర్జీయూకేటీ విసి విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో అభియంత్ టెక్నికల్ ఎక్సపో 2025ను ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్ అట్టహాసంగా ప్రారంభించారు. అలాగే విద్యార్థులు చేపట్టిన ప్రయోగ ప్రదర్శనలను వైస్ ఛాన్సలర్ సందర్శించారు. అనంతరం వాటిని గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను బయట పడుతుందని చెప్పారు. భవిష్యత్తులో కొత్త కొత్త అవిష్కరణలకు బీజం పడుతుందని చెప్పారు. మూడు రోజుల పాటు అభియంత్ టెక్నికల్ నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. అనంతరం అభియంత్ టెక్నికల్ ఎక్సపో సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్, డిన్ అకడమిక్స్ రమేష్ కైలాస్, అనిల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

### గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ వినతిపత్రం



వేంపల్లె: ఆర్జియూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటిల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచింగ్ గెస్ట్ ఫ్యాకల్టీ ల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏపి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ని కోరారు. ఈ మేరకు గురువారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి విచ్చేసిన ఆయనను గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. హైకోర్టు తీర్పు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి నిమ్మకు నీరెత్తినట్లు అధికార పక్షం వ్యవహారిస్తుందని, తమకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. మినిమం టైం స్కేల్ లేదా 2022 ఏడాదిలో ఇచ్చిన జిఓ 110 ని ఇంప్లిమెంట్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి గవర్నర్ కౌన్సిల్లో ప్రవేశ పెడతామని, సాధ్యమైనంత త్వరలో సమస్యకు పరిష్కారాన్ని వెతుకుతామని వైస్ ఛాన్సలర్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## బాబుకు స్వర్ణాంధ్ర 2047, జగన్ కు ప్రతిపక్ష హెూదా పిచ్చి

### - ప్రత్యేకహెూదా పై మాట్లాడమే లేదు

### - ఏపిసిసి ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె: : ఏపి సిఎం చంద్రబాబుకు స్వర్ణాంధ్ర 2047 పిచ్చి ఉంటే, మాజీ సిఎం జగన్ కు ప్రతిపక్ష హెూదాపై పిచ్చి ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహెూదా సంజీవిని లాంటిదని, దీనిపై ఇద్దరు మాట్లాడక పోవడం గమనార్హమన్నారు. చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 గురించి పదేపదే ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. అలాగే ప్రజా సమస్యలు గాలికొదిలి ప్రతిపక్ష నాయకుని హెూదా ఇవ్వాలని జగన్ పదేపదే అడగడం మూర?త్వమన్నారు. ఏపికి ప్రత్యేక హెూదా వస్తే కేంద్ర పన్నుల్లో రాయితీలు వస్తాయని, పెట్టుబడులు పెడతారన్నారు. పరిశ్రమల ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

## ఆత్మకూరు నుండి దోర్నాల వెళ్లేదారిలో ఉన్న ఎరువుల గోడౌన్ సమీపంలో రోడ్డు ప్రమాదం




నంద్యాల జిల్లా, : ఆత్మకూరు (మం) జరగగా శ్రీపతిరావుపేటకు చెందిన సుమిత్ర(26) అనే యువకుడు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఇతను పల్సర్ బైక్ పై ఆత్మకూరు వెళుతుండగా ఎదురుగా వస్తోన్న బొలేరో వాహనం ఢీకొనడంతో సుమిత్ర(26) అక్కడికక్కడే మృతి. విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించడమైనది ప్రమాదానికి కారణమైన బొలేరో వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## ప్రమాదవశాతో వ్యక్తి మృతి.




నంద్యాల జిల్లా, ఆత్మకూరు (మం) ఆత్మకూరు నుండి దోర్నాల వెళ్లేదారిలో ఉన్న ఎరువుల గోడౌన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరగగా శ్రీపతిరావుపేటకు చెందిన సుమిత్ర(26) అనే యువకుడు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఇతను పల్సర్ బైక్ పై ఆత్మకూరు వెళుతుండగా ఎదురుగా వస్తోన్న బొలేరో వాహనం ఢీకొనడంతో సుమిత్ర(26) అక్కడికక్కడే మృతి. విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించడమైనది ప్రమాదానికి కారణమైన బొలేరో వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో...

కనేకల్ : కనేకల్ గ్రామంలోన గురువారం రోజున లిటిల్ ఏంజెల్ స్కూల్ దగ్గర పూర్వ విద్యార్థుల అందరూ కలిసారు, ఈ కార్యక్రమంలో 40 సంవత్సరాల తర్వాత కలసిన పదవ తరగతి,టెన్త్ క్లాస్ బ్యాచ్ వారి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని నిర్వహించేందుకు అనే ఉద్దేశ్యం తో అందరూ కలిసి లిటిల్ ఏంజెల్ స్కూల్ వద్ద 1983-1984 బ్యాచ్ కి సంబంధించిన స్నేహితులందరూ మొదటి సమావేశం ఏర్పాటు చేయాలని అంశము పైన గురించి చర్చ చేయడం జరిగిందని తెలిపారు.

## పరిశ్రమల స్థాపన కోసం భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, : పరిశ్రమల స్థాపన కోసం భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రైల్వే నిర్మాణపు పనులను, ఏ పి ఐ ఐ సి భూముల నందు పరిశ్రమలు ఏర్పాటుపై, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతివారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, భూ సేకరణ పై, పరిశ్రమల స్థాపన పై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించుచున్నారని తెలిపారు. అందులో భాగంగా మన జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం భూ సేకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు మడకశిర నందు ఆర్. అనంతపురం, మరియు గౌడన్ హల్లి నందు పరిశ్రమల ఏర్పాటుకు స్థల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సుమారు 38 ఎకరాల స్థల సేకరణ కార్యక్రమం నిర్వహించుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయ సారధి పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ సోనీ సహాని ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో పరాకాష్టకు కక్షసాధింపు చర్యలు

### పోసాని కృష్ణమురళి అరెస్టుపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత



అనంతపురం, : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని.. కక్షసాధింపుల్లో మాత్రం సఫలం అవుతోందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్టుపై ఆయన స్పందించారు. గురువారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఓ రాజకీయ పార్టీ కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనీసం ప్రాథమిక విచారణ చేయడాకుండా రాత్రికి రాత్రే పోసానిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. 26వ తేదీ రాత్రి అరెస్ట్ చేసి నోటీసులో మాత్రం 27వ తేదీ రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎలా పేర్కొంటారన్నారు. కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపుల కోసం వ్యవస్థలను వాడుకుంటోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. పోలీసుల తీరుపై సాక్షాత్తూ హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమని తెలిపారు. 9 నెలలుగా పాలనలో వైఫల్యం చెందుతున్న కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమిలోని పార్టీలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు నమోదు చేస్తూ..

## కళాశాల ప్రిన్సిపాల్ జి బాలకృష్ణ ఉద్యోగం సాధించిన విద్యార్థులను అభినందించారు



అనంతపురం : స్థానిక రోటరీపురం నందు గల శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ద్వారా 2024-25 క్యాంపస్ రిక్రూట్మెంట్ ప్రోగ్రామ్లో భాగంగా ఇన్ఫోసిస్ (ఫేజ్ 2) నుండి 13 మంది విద్యార్థులు విజయవంతంగా జాబ్ ఆఫర్లను పొందినట్లు ప్రకటించడం గర్వంగా ఉంది. సిస్టమ్స్ ఇంజనీర్ పాత్ర కోసం మహిళా అభ్యర్థులను లక్ష్యంగా చేసుకున్న ఈ ప్రత్యేక నియామక కార్యక్రమం 3.6 యొక్క పోటీ ప్యాకేజీని అందిస్తుంది. దీంతో ఇన్ఫోసిస్ ఫేజ్ 1 2 ద్వారా మొత్తం ఎంపికైన విద్యార్థుల సంఖ్య 21కి చేరుకుంది. శ్రీట్ విద్యార్థులు 204-25 విద్యా సంవత్సరంలో విశేషమైన ఉద్యోగ అవకాశాలు సాధించారు, ప్రస్తుతం వివిధ ప్రసిద్ధ కంపెనీల నుండి 250 మంది విద్యార్థులు ఉద్యోగ ఆఫర్లను పొందారు. కరస్పాండెంట్ శ్రీ ఆలూరు సాంబశివ రెడ్డి, ఎంపికైన విద్యార్థులకు తన అభినందనలు తెలుపుతూ, "శ్రీట్ లో, మా విద్యార్థులకు అత్యుత్తమ కెరీర్ అవకాశాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము, వారు నేటి పోటీతత్వ జాబ్ మార్కెట్లో రాణించేలా చూస్తాము" అని వ్యాఖ్యానించారు. డాక్టర్ రంజిత్ రెడ్డి, డైరెక్టర్- అలుమ్ని, ఇండస్ట్రీ రిలేషన్స్ ప్లేస్ మెంట్స్ , మరియు కళాశాల ప్రిన్సిపాల్ జి బాలకృష్ణ ఉద్యోగం సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులై ఇలాంటి ప్రసిద్ధిగాంచిన సంస్థలలో ఉద్యోగాలు సాధించేలా చేయడం లో కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు.

## తంబాపురం గ్రామంలో

## 27 గొర్రెలపై దూసుకెళ్లిన ఐచర్ వాహనం.

-గొర్రెల యజమానికి ఆర్థిక సాయం అందించండి.

-ఇన్చార్జి హరీష్ బాబు



బత్తలపల్లి, : రోడ్డు ప్రమాదం కారణంగా గొర్రెలు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన గొర్రెల యజమాని నారాయణస్వామికి ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు అధికారులను ఆదేశించారు. తిప్పేపల్లి గ్రామానికి చెందిన అరివేటి నారాయణ స్వామి గొర్రెల మందపై ఐచర్ వాహనం దూసుకెళ్లడంతో 27 గొర్రెలు మృతి చెందాయి. అనంతపురం-చెన్నై జాతీయ రహదారిలోని తంబాపురం సమీపంలో ఐచర్ వాహనం దూసుకెళ్లడంతో 27 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషాదకర సంఘటనను తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా, హరీష్ బాబు గారు పోలీస్ అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, అనిమల్ హస్బండ్రీ జేడీ,గారితో మరియు ఆర్డీవో,తో చర్చించి గొర్రెల యజమాని అరివేటి నారాయణ స్వామి గారికి తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల యజమాని అరివేటి నారాయణ స్వామి , ఈ ప్రమాదంలో తన గొర్రెలు కోల్పోయి తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున వీలైనంత త్వరగా సహాయం అందించడం అత్యవసరమని చెప్పారు. హరీష్ బాబు ఈ విషాద ఘటనపై తీవ్ర దిగులును వ్యక్తం చేస్తూ, నారాయణ స్వామి గారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ కొనసాగించాలని పోలీసు అధికారులను కోరారు.



## అనంతపురం పట్టణంలో ప్రజాబలం ఆఫీస్ నందు

## ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల, కూడిక.

-దశాబ్దాలుగావక్ఫ్ బోర్డ్ లో గోల్మాల్ తప్ప ఆశయాలను నిర్వీర్యం చేస్తున్న మేనేజ్మెంట్

కమిటీలు మరియు అధికారులు అందుకే లక్షలాది ఎకరాలు కబ్జా కు గురయ్యాయి.



అనంతపురం :అల్లా ఆస్తులు నిరుపేదలకు అనాధలకు అభాగ్యులకు చెందవలసినటువంటి హక్కును కాపాడుతూ వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని అభాగ్యుల కోసం అనాధల కోసం వితంతువుల కోసం విద్యాభివృద్ధి కోసం మసీద్ దర్గాల అభివృద్ధి కోసం మాత్రమే వాడాలి ఎట్టి పరిస్థితిలో సంబంధించినటువంటి భూములు ఆస్తులు అన్యాకరాంతం కాకుండా ఉండడం కోసం కొన్ని ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించుటకు మేనేజ్మెంట్ కమిటీలను కూడా కొన్ని సంవత్సరాల వ్యవధి కాలం పాటు నియమించబడడం జరుగుతుంది మసీదు షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు మైనార్టీలకు కేటాయించాలి ఖాళీ స్థలాలు భూములు మైనార్టీలకు లీజుకు ఇవ్వాలి ఈ ఒక మేనేజ్మెంట్ కమిటీలు కేవలం 7:30 శాతం మాత్రమే ప్రభుత్వానికి చెల్లించి వచ్చినటువంటి ఆదాయంలో 90 ఐదున్నర శాతం నిరుపేదల కోసం అభాగ్యల కోసం అనాధల కోసం మసీదు అభివృద్ధి కోసం దర్గాల అభివృద్ధి కోసం కబరస్థాన్ అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలి కానీ మేనేజ్మెంట్ కమిటీలుగా ఉన్న వాళ్లు ఒక ఆస్తులు సొంత ఆస్తుల వలె వ్యక్తిగత సంపాదన పెంచుకుంటూ చివరికి ఆస్తులను అమ్మకానికి కూడా పెట్టడం జరిగింది మరి కొద్దిమంది అల్లుళ్లకు కట్ల కానుకలుగా కూడా జరిగింది దాదాపు దేశవ్యాప్తంగా లక్షల ఎకరాలు ఉన్నటువంటి అల్లా భూములు మోసగాళ్ల చేతుల్లో అక్రమానికి గురై ఆక్రమాలకు గురి కావడం జరిగింది. ఆస్తులకు అన్యాక్రాంతం కావడమే కాకుండా అక్రమార్కుల చేతుల్లో పడి చాలా అన్యాక్రాంతం కావడం జరిగింది ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా పైగా ఏ కార్యక్రమం చేసిన వాక్ బోర్డ్ నిధులు దశాబ్దాలుగా దిగమింగుతూ ఏదైనా కార్యక్రమాలు చేస్తే బయట డోనర్స్ ద్వారా కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు నమ్మించి డొనేషన్లు భారీ స్థాయిలో తీసుకున్నట్లు దీని మీద సమగ్ర విచారణ జరపాలని ఏవైతే ఒక బోర్డు సంబంధించిన ప్రాపర్టీస్ అనంతపురం జిల్లాలో ఉన్నాయో అవి పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసుకొచ్చి ముస్లిం కమ్యూనిటీకి ఉపయోగపడేలా చేయాలని ఇతర మతస్తులకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వక్ఫ్ బోర్డ్ ఆస్తులు కానీ భూములు కానీ లీజుకు ఇవ్వకూడదని డిమాండ్ చేస్తూ ఈ సమస్యను పరిష్కరించకపోతే క రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు రాస్తారోకు చేపడుతాం ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాలు పాల్గొన్నారు

## అనంతపురం ఒన్ టౌన్, ఫోర్త్ టౌన్, బెళుగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ మోసాలపై అవగాహన.

-జిల్లా ఎస్పీ ఆదేశాలతో పలు గ్రామాలు/ పాఠశాలలో డిజిటల్ వాహనం ద్వారా చైతన్యం.



అనంతపురం : సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతపురం ఒన్ టౌన్, ఫోర్త్ టౌన్, బెళుగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిల్లో ఆయా పోలీసులు ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన చేపట్టారు. జిల్లా ఎస్పీ,పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిల్లోని గ్రామాలు, పాఠశాలల్లో సైబర్ మోసాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. డిజిటల్ వాహనాల ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన చేశారు. నిరక్షరాస్యుల్లో సైతం అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా వీడియోలు చూయించారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్ట్/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ యూపీఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... ఏపీకే / లింక్ / మెసేజీ ఫ్రాడ్.. ఏఈపిఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి... సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఓపెన్ పరీక్షలలో విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న కోఆర్డినేటర్లు.

-హాల్ టికెట్ ఇవ్వాలన్నా ఒక్కొక్క విద్యార్థి నుంచి 500 నుంచి 1000 వరకు వసూలు.

-ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 2000 నుంచి 4000 ఉంటే కోఆర్డినేటర్లు విద్యార్థుల నుంచి వసూలు చేసేది 15000 నుంచి 20,000 రూపాయలు.

-ఎంపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ సమయంలో ఒక విద్యార్థి నుంచి ?1000 నుంచి 2000 వసూలు.

-డబ్బులు ఇచ్చుకో సర్టిఫికెట్ అందుకో అన్న పద్ధతుల్లో జిల్లా ఓపెన్ కోఆర్డినేటర్లు.

-జిల్లా డిప్యూటీ డీఈవో కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం.



-అనంతపురం, : అనంతపురం జిల్లా వ్యాప్తంగా టెన్త్ ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ మరియు హాల్ టికెట్లు ఇచ్చే సందర్భంలో కూడా 500 నుంచి 800 వసూలు చేస్తున్న జిల్లా ఓపెన్ కోఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డిప్యూటీ డీఈవో శ్రీనివాస్ రావు సార్ గారికి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువుకు నిలయంగా ఉన్న జిల్లాలో విద్యార్థుల నుంచి డబ్బులు జలగల్లాగా పీల్చుకుంటున్న ఓపెన్ కోఆర్డినేటర్లు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఓపెన్ పరీక్షలు రాసుకోవడానికి 2000 నుంచి 5000 మధ్యలో ఫీజు రుసుము ఉంటే కానీ నిబంధనలకు విరుద్ధంగా కోఆర్డినేటర్లు 15వేల రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు, అదే కాకుండా ప్రస్తుతం హాల్ టికెట్ ఇచ్చే సందర్భంలో కూడా ప్రతి విద్యార్థి 500 నుంచి ?1000 వసూలు చేస్తున్నారు,, మరియు ఎంపీసీ ఓపెన్ లో రాసే విద్యార్థులకు ప్రాక్టికల్స్ సమయంలో ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుండి 1000 నుంచి 2000 దాకా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అనంతపురం నగరం రాయదుర్గం తాడపత్రి ప్రాంతంలో ఇంటర్మీడియట్ పదవ తరగతి ఓపెన్ పరీక్షలు జరుగుతున్నాయి. విద్యార్థుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ హాల్ టికెట్ల పేరుతో వసూలు చేస్తూ ప్రాక్టికల్స్ పేరుతో వసూలు చేస్తున్నారు మీరు డబ్బులు ఇవ్వకపోతే చూసి రాతలు ఉండవు మీరు ఫెయిల్ అయితారని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. ఓపెన్ పరీక్షలు రాసుకునే విద్యార్థులు అందరూ కూడా ఏదో కూలి నాలి పనులు చేసుకుంటూ సర్టిఫికెట్ కోసం పరీక్షలు రాస్తే దాన్ని ఆసరాగా తీసుకొని కోఆర్డినేటర్లు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపైన తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి కోఆర్డినేటర్లపై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సమీర్ నగర నాయకులు పవన్ తరుణ్ పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .

-జిల్లాకలెక్టర్.,ఎస్. చేతన్



పుట్టపర్తి, : జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమిలబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రారంభమైన పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా మండలాల్లో జరిగిన పురోగతి పెండింగ్ పనుల పై ఆయా శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ హెచ్, 342,ప్యాకేజ్ 1:బుక్కపట్నం మండలం సిద్ధారాంపురం గ్రామం, పెదబల్లి మరియు బుదిలి మధ్యవర్తిత్వాలు పెండింగ్లో ఉన్నాయి. అన్ని మధ్యవర్తిత్వాలను తనిఖీ చేయడానికి మరియు పెండింగ్లో ఉన్న మూడు మధ్యవర్తిత్వాలు స్పష్టంగా ఉండాలి. బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారి పల్లి గ్రామంలో అదనపు భూమి లభ్యత ఉంది. రెండు రోజుల పాటు అదనపు భూమిని అందించడానికి. భూమి లభ్యతను తనిఖీ చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు,ప్యాకేజ్ 2,పుట్టపర్తి తహశీల్దార్ పెదబల్లి మరియు కప్పలబండ అనుబంధాలు పెండింగ్లో ఉన్నాయి. పెండింగ్లో ఉన్న అన్ని ప్రతిపాదనలను కార్యాలయానికి పంపాలని ఆదేశించారు సూచించబడింది.బుదిలి గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి,షెడ్ల తరలింపు షెడ్ల నిర్మాణానికి భూమి లభ్యతను తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐ వోల్టేజ్ విద్యుత్ లైన్ మార్పు ప్రారంభమైంది, మూడు షిఫ్టింగ్ లైన్లకు ఎటువంటి సమస్య లేదు. సెట్టిపల్లి గ్రామ అదనపు నిర్మాణాలు పెండింగ్లో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కదిరి ఆర్డీవో శర్మ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ధర్మవరం ఆర్డీవో మహేష్ సంబంధిత శాఖ అధికారులు , చిలమత్తూరు, బుక్కపట్నం, గోరంట్ల, హిందూపురం, ఎమ్మార్వోలు తదితరులు, అధికారులు , కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో గుంతకల్ కోర్టు జడ్జి, మంజుల పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు.





కసాపురం : కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఈరోజు గుంతకల్ కోర్టు జడ్జి మంజుల వారి జన్మదినం పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవారి పాద సేవకు అభిషేకాలు కుంకుమార్చన చేయడం జరిగినది అనంతరం శివరాత్రి రోజున ఏర్పాటు చేసిన నర్మదా మధు వర్ణం సాలిగ్రామ్ కాశీ శివలింగానికి అభిషేకాలు పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వాములు నిర్వహించడం జరిగినది అనంతరం ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు చేతుల మీదుగా జడ్జి వారికి స్వామివారి వస్త్రాలు ప్రసాదాలతో శాలువాతో సన్మానించడం జరిగినది అనంతరం మంజుల మేడం మాట్లాడుతూ ఈ రోజు నా పుట్టిన రోజున శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శన భాగ్యం కలగడం అలాగే మహా శివునికి అభిషేకాలు పూజా కార్యక్రమంలో చాలా బాగా జరిగినవి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందుతుందని ఎక్కడ చూడని ప్రశాంతత మనసుకు ఆనందాన్నిస్తుందని ఎంతటి ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఈ దంపతులు వీరికి అభినందనలు తెలియజేస్తున్నారన్నారు అనంతరం పరశురాముడు మాట్లాడుతూ మహా శివుడి పుట్టినరోజున కాశి సాలిగ్రామ్ శివలింగం దేవస్థానంలో ఏర్పాటు చేయడం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరగడం చాలా సంతోషం గా ఉందని అద్భుతంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో జరగడం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జడ్జి మంజుల మేడం అన్న ప్రసాద వితరణ భక్తులకు ఏర్పాటు చేయడం



జరిగినది.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శివరాత్రి రోజున పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ సేవకులు పాల్గొనడం జరిగినది అమ్మవారి పాద సేవకు అభిషేకాలు కుంకుమార్చన చేయడం జరిగినది అనంతరం శివరాత్రి రోజున ఏర్పాటు చేసిన నర్మదా మధు వర్ణం సాలిగ్రామ్ కాశీ శివలింగానికి అభిషేకాలు పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వాములు నిర్వహించడం జరిగినది అనంతరం ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశు రాముడు శకుంతలమ్మ దంపతులు చేతుల మీదుగా జడ్జి, వారికి స్వామివారి వస్త్రాలు ప్రసాదాలతో శాలువాతో సన్మానించడం జరిగినది అనంతరం మంజుల మేడం మాట్లాడుతూ ఈ రోజు నా పుట్టిన రోజున శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శన భాగ్యం కలగడం అలాగే మహా శివునికి అభిషేకాలు పూజా కార్యక్రమంలో చాలా బాగా జరిగినవి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందుతుందని ఎక్కడ చూడని ప్రశాంతత మనసుకు ఆనందాన్నిస్తుందని ఎంతటి ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఈ దంపతులు వీరికి అభినందనలు తెలియజేస్తున్నారన్నారు అనంతరం పరశురాముడు మాట్లాడుతూ మహా శివుడి పుట్టినరోజున కాశి సాలిగ్రామ్ శివలింగం దేవస్థానంలో ఏర్పాటు చేయడం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరగడం చాలా సంతోషం గా ఉందని అద్భుతంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో జరగడం ఈరోజు



పుట్టినరోజు జరుపుకుంటున్న జడ్జి మంజుల అన్న ప్రసాద వితరణ భక్తులకు ఏర్పాటు చేయడం జరిగినది. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శివరాత్రి రోజున పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ సేవకులు పాల్గొనడం జరిగినది.

# ప్రజలకు అవసరమైన డ్రగ్స్, సర్జికల్స్ అందుబాటులో ఉంచాల.

-ఫార్మాసిస్టులు ఎక్కడా మందులు కొరతా రాకుండా చూసుకోవాలి.

-సరిగ్గా పనిచేయని ఫార్మాసిస్టులపై చర్యలు తీసుకోవాలి.

-జిల్లా కలెక్టర్, డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, : ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన డ్రగ్స్, సర్జికల్స్ ఖచ్చితంగా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని శారద నగర్ లో ఉన్న ఏపీఎంఎస్ఐడిసి సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందుల సరఫరాలో ఎలాంటి లోటు ఉండరాదన్నారు. క్షేత్రస్థాయిలో ఆసుపత్రులకు కావాల్సిన అన్ని రకాల మందులకు సంబంధించి ఆన్లైన్ లో ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఫార్మాసిస్టులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ పరిధిలోని ఆసుపత్రులలో ప్రతిరోజు తనిఖీ చేసి అవసరమైన ఇండెంట్ ఇవ్వాలన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి సమయానికి మందులు రాలేదు అనేది ఎక్కడా రాకూడదని, షెడ్యూల్ పెట్టుకొని ఆసుపత్రులకు మందులు సరఫరా చేయాలని, ఇందులో ఎలాంటి అంతరం రాకూడదన్నారు. ఆసుపత్రులలో ఫార్మాసిస్టులు, డాక్టర్లు ఇంటరాక్ట్ కావాలని, కావాల్సిన మందులు అడగాలన్నారు. జిజిహెచ్ పరిధిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎంత మంది ఫార్మాసిస్టులు అవసరమవుతుందో స్టడీ చేయాలని, జిజిహెచ్ లో 22 మంది ఉండగా, కొందరిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నియమించేలా చూడాలన్నారు. ఫార్మాసిస్టులు ఎక్కడా మందులు కొరతా రాకుండా చూసుకోవాలని, సరిగ్గా పనిచేయని ఫార్మాసిస్టులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్లో 740 రకాల మందులు ఉన్నాయని, ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులోకి తీసుకొచ్చే బాధ్యత ఫార్మాసిస్టులదే అన్నారు. ఏపీఎంఎస్ఐడిసి, ఫార్మాసిస్టుల మధ్య సమాచారం ఉండాలని, అందరూ సమయానికి తగ్గట్టుగా పని చేయాలన్నారు. జిజిహెచ్ పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నా కూడా వేరువేరుగా ఉన్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కూడా ప్రత్యేకంగా ఐడి క్రియేట్ చేయాలని, ఇందుకు సంబంధించి హెల్త్ సెక్రెటరీకి లెటర్ రాయలన్నారు.ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ఎడి రమేష్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాస నాయక్, ఫార్మసిస్టులు ఓబయ్య, ఫయాజ్, చంద్రశేఖర్, ఫార్మసీ మెడికల్ ఆఫీసర్ సునీత, పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్



అనకాపల్లి : దేశ ప్రజలందరికీ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ అని నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి, వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి కేరింతలతో ఆనందోత్సాహాల నడుమ రంగులతో జరుపుకునే ప్రకృతి పండుగ హెూలీ అని పేర్కొన్నారు. హెూలీ పండుగ భారతీయ సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను చాటుతుందని వ్యాఖ్యానించారు.కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ హెూలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.

## 16న శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ ఆల్బమ్ విడుదల

- పోస్టర్ ఆవిష్కరించిన మనుజ్యోతి ఆశ్రమం ప్రతినిధులు




విశాఖపట్నం : మనుజ్యోతి ఆశ్రమం వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్" హిందీ ఆడియో ఆల్బమ్ మార్చి 16న తేదీన ఆదివారం గురుజాడ కళాక్షేత్రంలో విడుదల చేయనున్నట్లు మనుజ్యోతి ప్రతినిధి నరవ ప్రకాష్ రావు తెలిపారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను, ఇన్విటేషన్ ను ఆశ్రమ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రతినిధులు ఎస్ఎన్ ప్రసాద్,అప్పారావు లు మీడియాతో మాట్లాడారు. 75 ఏళ్లుగా ఒకే దేవుడు ఒకే దేశము, ఒకే కుటుంబం సిద్ధాంతమును ఆచరిస్తూ మనుజ్యోతి ఆశ్రమం ప్రపంచమంతట దేశీయ సమైక్యత సమావేశాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు. దీనిలో భాగంగానే విశాఖ గురజాడ కళాక్షేత్రంలో ఆడియో ఆల్బమ్ విడుదలను ఏర్పాటు చేశామన్నారు. దేవాశీర్ లారి ప్రొడక్షన్ వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ " అను హిందీ ఆధ్యాత్మిక పాటల ఆల్బమ్ విడుదల కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక పాటలు భగవంతుని గురించి జ్ఞానమును తెలుసుకొనుటకు, నేటి నవీన సముదాయమునకు ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్ అధ్యక్షతన జరగనున్న ఈ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గజల్ శ్రీనివాస్, రిటైర్డ్ డిజిపి సిక్కిం అత్తిలి సుధాకర్, శివానంద ఆశ్రమ స్వామి విష్ణు దేవానంద సరస్వతి, మధ్యప్రదేశ్ కు చెందిన కెప్టెన్ శ్యాంసుందర్ త్రిపాఠి, తదితర ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు.ఆశ్రమ అధ్యక్షులు ఉపాజ్ నవరాజ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆశ్రమ ప్రతినిధులు దేవ ఇంద్రన్, జయప్రకాష్ బాలచందర్, పైడిరాజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పై 21 న మహాధర్నా

రైతు, కార్మిక, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం లో తీర్మానం.





చోడవరం, : గోవాడ షుగర్ ప్యాక్టరి సమస్యలు పరిష్కారం కై ఈ నెల 21 షుగర్ ప్యాక్టరి గేటు వద్ద మహ దర్నా చేపాట్టాలని, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, రైతు కూలీ సంఘం నాయకులు మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి వెంకన్న, సిఐటియు జిల్లా నాయకులు వి. శ్రీనివాసరావు తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం చోడవరం మేయిన్ రోడ్డు అంబేద్కర్ భవన్ లో రైతు సంఘం జిల్లా ఉపాద్యాక్షులు యస్వీ నాయుడు అద్యక్షతన ప్రజాసంఘాలు రౌండ్ టెబుల్ సమావేశం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల బకాయిల చెల్లించాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫ్యాక్టరీ ఆధునికరణ కు 350 కోట్లు తక్షణ సాయం క్రింద రైతు కార్మికులు భకాయిలకు 35 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్లు పై ఈ సమావేశం తీర్మానం చేసిందన్నారు. ఫ్యాక్టరీని ఇక్కడ రైతాంగం ప్రజలు కాపాడు కోవాల్సిన ఆవశ్య కత ఎంతైనా ఉందన్నారు. దీని కోసమే ఈనెల 21 న గోవాడ ఫ్యాక్టరీ వద్ద మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ మహా ధర్నాలో రైతులు, కార్మికులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సమావేశం పిలుపు నివ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీ పరిధిలోని రెండు నియోజకవర్గాల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పాలవు తున్నారని ఏ రోజు ఫ్యాక్టరీ ఆగి పోతుందో తెలియని పరిస్థితి ఎర్పడిందని అన్నారు. తీసుకొచ్చిన చెరుకు ఎండకు ఎండి రికవరీ రాక రైతాంగం ఫ్యాక్టరీ నష్ట పోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ పరిస్థితికి కారణ మైన ప్రభుత్వ విధానాలపై రైతాంగం పెద్ద ఎత్తున పోరాడ వలసిన అవసరం ఉందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే సీజనకు చెరకు లేక ఫ్యాక్టరీ పూర్తిగా మూత పడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ మూత పడితే ఈ ప్రాంతమంతా ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లోనే సహకారంగంలో నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రైతులు, కార్మికులు బకాయిల కై ప్రభుత్వం తక్షణ సాయంగా 35 కోట్లు, ఆధునీకరణ కై 350 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ ఫ్యాక్టరీ లేక పోతే ఈ ప్రాంతంలో రైతులు, కార్మికులు రోడ్డున పడతారన్నారు. అనంతరం గోవాడ షుగర్ ప్యాక్టరి చేరుకు పరిరక్షణ కమిటీ కన్వీనర్లు గా ఆర్. దేముడునాయుడు, కో కన్వీనర్ గా యస్వీ నాయుడు నియమితులయ్యారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి జి. నాయనబాబు, ఆర్. దేముడు నాయుడు, ఈ.ఎన్ మూర్తి, దేముళ్లు, డి తాతారావు, నర్సింగరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, ఏ అప్పలనాయుడు, వి సత్యం, కోన మోహనరావు, బిటి దొర అదిక సంఖ్యలో రైతు కార్మికులు పాల్గొన్నారు.

## దిబ్బిడి జానకమ్మ చెరువులో అక్రమంగా చెట్లు నరికివేత...!!

సొమ్ము చేసుకుంటున్న వ్యాపారస్తులు

పట్టించుకోని అధికారులు



చోడవరం / బుచ్చయ్యపేట: మండలంలోని దిబ్బిడి జానకమ్మ చెరువులో రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోవెలపల్లి రెవిన్యూ పరిధిలో దిబ్బిది జానకమ్మ చెరువులో అక్రమంగా చెట్లు నరికి వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. దిబ్బిడి గ్రామ రైతులు ఆనకట్టుగా ఉన్న జానకమ్మ చెరువు మీద ఆధారపడి ఎన్నో ఏళ్ల నుంచి స్థానిక రైతులు జీవనం కొనసాగిస్తున్నారు. కోవెలపల్లి రెవిన్యూ పరిధిలో ఉండటం వల్ల ఆ గ్రామానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు కొన్ని నెలల నుంచి రాత్రి సమయంలో చెట్ల నరికి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు రెవిన్యూ తహసీల్దార్, ఇరిగేషన్, పోలీసు వారికి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేకపోవడంతో ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా వారు స్పందించారనీ గ్రామస్తులు తెలియజేశారు. జానకమ్మ చెరువు రైతుల పంట పొలాలతో పాటు పశువులు మేత మెయ్యడానికి తిరుగుతూ జీవనం ఆధారం కూడా చెరువులో చెట్లు ద్వారా జీవనం సాగిస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా చెట్లు నరికి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని మేము ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చెరువు లో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా చూడవలసిన బాధ్యత అధికారులకు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. లేనియెడల కలెక్టర్ ఆఫీస్ ని ముట్టడించే కలెక్టర్ ఎదుటి ధర్నా చేపడతావని మీడియా ద్వారా తెలియజేస్తున్నారు.

# కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అక్రమంగా కబ్జా..!!

బోర్డుల ఏర్పాటేనా? ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోరా?

పత్రికల్లో వచ్చిన కథనాలకు రెవెన్యూ అధికారుల అరకొర స్పందన

స్థానిక ఎమ్మెల్యేకు పిర్యాదు చేసిన పంచాయతీ టీడీపీ నేత..

పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు

రెవెన్యూ సిబ్బంది పై ప్రజా సంఘాల ఆరోపణలు...

ఆక్రమణల తొలగింపులో రెవెన్యూ శాఖ అధికారి కాలయాపన...




బుచ్చయ్యపేట,(: మండలంలోని తైపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్లు 170, 171 జిరాయితీ భూములు ఉన్నాయని వాటిని అనుకొని సర్వే నెంబర్ 168 లో సుమారు 14 ఎకరాల భూమిలో గెడ్డ పోరంబోకు ఉండడంతో దానిని కబ్జా చేసి ఆ భూమి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేసి దాని వంక ఎటువంటి అధికారులు చూడకుండా అమ్యామ్యాలు ముట్ట చెప్పారని పలు పత్రికలలో వచ్చిన కథనాలు స్పందించిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అదే స్థలంలో ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేసినట్టు స్థానిక వీఆర్ఓ కి తెలిపినప్పటికీ రెవెన్యూ అధికారులు నేడు అవేమీ పట్టనట్లు చూసి చూడకుండా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని పత్రికలలో వచ్చిన కథనాల పట్ల స్పందించిన రెవెన్యూ సిబ్బంది ఆక్రమణకు గురైన స్థలంలో కాక పక్కన బోర్డులు ఏర్పాటు చేయడం తగదని ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ఇనుపకంచే తొలగించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్న సందర్భంలో కేవలం చట్టం పేదల పై మాత్రమే ఉపయోగిస్తారని పెద్దలకు చుట్టం అని నిరూపించిన ఘటనలు స్పష్టంగా కనబడుతున్న తరుణంలో మండలంలోని రెవిన్యూ శాఖ అధికారులు మౌనం వహించడం తో అవినీతి ఎంత పెద్ద మొత్తంలో జరిగిందో అనే విధంగా పలు అనుమానాలకు బలం చేకూరుతుందని స్థానిక ప్రజా సంఘాల ఆరోపిస్తున్నాయి. తైపురం గ్రామపంచాయతీ 1 నాయకుడైన పల్లా చిన్న పలుదపాలుగా స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాద నిరుపేదలకు దక్కాల్సిన భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపినవ ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇదే అదునుగా సందడిలో గుట్టు చ కాకుండా కబ్జాదారులు ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ చాటున ఆక్రమణ భూమి చుట్టూ ఇనుప ముళ్ల కంచె ఏర్పాటు చేసినప్పటికీ రె అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప అక్రమణల తొలగింపులో చ చేపట్టకుండా మౌనం వహించడం తగదని ఇలా అయితే మండల ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందని ఇదే ధోరణి కొనసాగితే పేర భూములను కూడా అక్రమించుకునే పరిస్థితి వస్తుందని భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధించిన శాఖ అధికా స్పందించి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములు రక్షించి పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. బోర్డుల ఏర్పాటేనా? ఆక్రమణదారులపై చర్యలు తీసుకోరా? పత్రిక వచ్చిన కథనాలపై స్పందించిన రెవెన్యూ అధికారులు కేవలం బోజో మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని దీనిపై సమగ్ర జరిపి సంబంధించిన స్థలం నుండి ఇనుపకంచే తొలగించాలని గ్రా డిమాండ్ చేస్తున్నారు.

# నల్లరాయి క్వారీల వలన రైతు ఆత్మహత్యాయత్నం

:క్వారీ లారీలను అడ్డగించిన శరభవరం గ్రామస్తులు.

అన్యాయం గా ప్రవర్తిస్తున్న ప్రజాప్రతినిధులు,

నాయకులు, పోలీసులు..



చోడవరం / రోలుగుంట : మీకు ఎన్నిసార్లు చెప్పినా అర్థం కావట్లేదు అంటూ గతంలో వారం రోజుల పాటుగా క్వారీ లారీలను శరభవరం గ్రామస్తులు అడ్డగించారు. క్వారీ యాజమాన్యం, గ్రామస్తుల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఆ చర్చల్లో క్వారీ యాజమాన్యం గ్రామస్తులను సూటిగా అడిగిన ప్రశ్న మా క్వారీకి అనుమతులను ఇప్పిచ్చిందే మీ గ్రామ పెద్దలు నాయకులు ప్రజా ప్రతినిధులు అందుకే మీ గ్రామాలలో కొంతమందికి మా ద్వారా వ్యాపార అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించామని దానితోపాటుగా కొంత నగదును కూడా నాయకులకు ముట్టజెప్పమని అందుకే మేము ఇంత ధైర్యంగా వాహనాలను నడుపుచున్నామన్నారు. అయితే క్వారీ యాజమాన్యం అడిగిన ప్రశ్నకు శరభవరం గ్రామస్తులు ఇచ్చిన జవాబు అవన్నీ మాకు తెలియదు మాకు అవసరం లేదు అంటూ మీరు మాత్రం భారీ వాహనాలు తిరగడానికి వీలు లేదని తెగేసి చెప్పేశారు. దీంతో క్వారీ యాజమాన్యం చేసేది ఏమీ లేక కనీసం మాకు కొంత వ్యవధి కావాలని అడిగారు. తరువాత నెలరోజుల వరకు వాహనాలను తిప్పడం ఆపేసిన యాజమాన్యం తిరిగి నిన్న క్వారీ ప్రారంభించి వాహనాల నడుపుతున్నా వాహనాలను మళ్లీ శరభవరం గ్రామస్తులు వాహనాలను అడ్డుకున్నారు. చుట్టుపక్కల ఉన్న రైతులందరూ కలిసి బ్లాస్టింగ్ దగ్గరే టెంట్ వేసి నిరాహార దీక్షకు దిగారు. కానీ క్వారీ యాజమాన్యం తెలివిగా సాయంత్రం వరకు మాటు కాసుకొని ఉండి తిరిగి రైతులందరూ సాయంత్రం ఇళ్లకు పోగా చీకటితో క్వారీ లారీలు ప్రారంభించారు. ఇది గమనించిన జలుమూరు సత్తిబాబు అనే రైతు క్వారీ లారీలను అడ్డుకోగా తనను అక్కడ ఉన్న క్వారీ సిబ్బంది పక్కనే ఉన్న పొలంలోకి నెట్టేయడంతో ఆ అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్గొన్నాడు. అది గమనించిన క్వారీ యాజమాన్యం వెంటనే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇది ఇలా ఉండగా రాజన్నపేట గ్రామస్తులు మీడియాకు మెర పెట్టుకున్న బాధలు ఏమిటంటే ప్రజాస్వామ్యంలో నాయకులు గానీ ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ అందరూ ప్రజలకే న్యాయం చేస్తానంటారు. ప్రజల తరపున పోరాడుతామంటారు. కానీ ఇక్కడ విడ్డూరం ఏమిటంటే మేము మాకు జరిగిన అన్యాయం కానీ నష్టాలు కానీ ఎవరికి చెప్పకు మునుపే ముందుగా పోలీసులు వచ్చి మమ్ములను స్టేషన్కు తీసుకుపోతున్నారని క్వారీ యాజమాన్యానికి మాకు జరిగిన వాగ్వాదంలో మాకు గాయాలైన దానికి కూడా పోలీసు వారు స్పందించక మేము క్వారీ యాజమాన్యాన్ని రప్పిస్తాము వారితో మాట్లాడతావంటూ మమ్ములను స్టేషన్కు తీసుకుపోవడం జరుగుతుంది. తీరా పోలీసులతో స్టేషన్కు వెళ్ళగా మమ్మలను సాయంత్రం వరకు స్టేషన్ వద్దే ఉంచుకొని క్వారీ యాజమాన్యం ఇక్కడికి రాలేదు.వారు వచ్చినట్లైతే మీకు తెలియజేస్తాము అంటూ పోలీసులు చెప్పే సమాధానం. మీరు మరలా సాయంత్రం రమ్మని మమ్ముల్ని పంపించవేయటం జరుగుతున్నాయి. దీనితో మాకు ఇక్కడ ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి పోలీసులు కూడా మాకు న్యాయం చేయవలసిన అధికారులే మాకు న్యాయం చేస్తున్నారు. ఇక మేము న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలో మాకే అర్థం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి మాత్రం నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు అంతా బాగానే ఉన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయం జరగలేదన్న విషయాన్ని మాత్రం అధికారులు గుర్తించి మాకు మా గ్రామాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలిని బుచ్చంపేట యువకులు, రాజన్నపేట గ్రామస్తులు, శరభవరం రైతులు, గొల్లపేట, వడ్డీప చేస్తున్నారు.

# వైజాగ్ ఫిల్మ్ నగర్ క్లబ్ లో రాజకీయాలు అతీతంగా కమిటి ఉంటుంది

మన్యం ధీరుడు చిత్రం మరుపురాని జ్ఞాపకం

నేటి నుండి అమెజాన్ ప్రైమ్ ఓ టి టి లో ప్రదర్శన

చిత్రం విజయోత్సవ సంబరాల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం మన్యం ధీరుడు చిత్రం వీక్షించడం మరుపురాని జ్ఞాపకం అని, చరిత్ర తెలుసుకునేందుకు ఈ సినిమా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 2024లో విడుదలైన ఆర్‌వీవీ మూవీస్ బ్యానర్‌పై ఆర్‌వీవీ సత్యనారాయణ నిర్మించిన మన్యం ధీరుడు సినిమాకు నరేష్ డెక్కల దర్శకత్వం వహించారు. ఆర్‌వీవీ సత్యనారాయణ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా సెప్టెంబర్ 20న విడుదలైంది. ఇప్పటికే అన్ని థియేటర్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించింది. ఈ క్రమంలో దాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విజయోత్సవ సంబరాలు చిత్ర యూనిట్ ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముందుగా జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి గంటా మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలోని పాండ్రంగిలో జన్మించిన అల్లూరి సీతారామరాజు జీవితాన్ని చిత్రంగా నిర్మించడం హర్షణీయమన్నారు. సినీ హబ్ గా విశాఖను మారుస్తామని దీనిపై ఇప్పటికే కమిటీలు వేశామన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ విషయం చెప్పడం జరిగిందని దానిపై ప్రణాళికలు కూడా ఏర్పాటు చేశామన్నారు. రవీంద్ర భారతి తరహాలో శంకుస్థాపనలు చేశామని, గత ప్రభుత్వము దీనిని నిర్వీర్యం చేసిందని అన్నారు. కళాకారులకు సాంస్కృతి కార్యక్రమాలు చేసుకునేందుకు వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు రవీంద్ర భారతి తరహాలో ఓ సభాస్థలని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా గత ప్రభుత్వ నిర్మించిన ఋషికొండ ప్యాలెస్ ఏమి చేయాలో ప్రభుత్వానికి అర్థం కావడం లేదని, అయితే దానిపై ఇప్పటికే ఒక కమిటీ ముఖ్యమంత్రి వేశారని గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో రుషికొండ వద్ద ఉన్న ఫిలిం క్లబ్ నిర్వీర్యం చేశారని, ఈ నేపథ్యంలో కొత్త కమిటీని కూడా త్వరలో వేస్తున్నామని తెలిపారు. కళాకారులకు సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకునే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నేటి నుండి ఓటిటి ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ లో ప్రదర్శన ఉంటుంది అని, అందరు థియేటర్లు చూడనివారు ఓటిటి లో చూడాలని కోరారు.అనంతరం నిర్మాత, హీరో ఆర్‌వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి నిజమైన చరిత్రను ఈ సినిమాలో ఆవిష్కరించామన్నారు. ఈ సినిమా కోసం కత్తి యుద్ధం, విలువిద్యలో శిక్షణ తీసుకున్నామని తెలిపారు. బ్రిటీషర్లకు వ్యతిరేకంగా అల్లూరి చేసిన వీరోచిత పోరాటం ప్రేక్షకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. పాడేరు, హిమాచల్‌ప్రదేశ్, కశ్మీర్ వంటి ప్రదేశాలలో చిత్రీకరణ జరిపాం అన్నారు. చిత్రానికి సంగీతం పవన్‌కుమార్ ఇచ్చారన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి, సెంచరీ యూనివర్సిటీ వీసీ జీఎస్ఎన్ రాజు,ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ అధినేత నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, చిత్రం యూనిట్ సభ్యులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

### మన్యం ధీరుడు ట్రెండ్ సృష్టించింది రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి

రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి రమణమూర్తి మాట్లాడుతూ ఈ చిత్రం నిర్మించినప్పటి నుంచి థియేటర్లో విడుదలైన వరకు ఎంత సంపాదించిందో తెలియదు కాని ప్రపంచవ్యాప్తంగా ట్రెండును సృష్టించిందన్నారు. ఆర్‌వీవీ మూవీస్ సంస్థ రూపొందిస్తున్న చిత్రం 'మన్యం ధీరుడు' స్వీయ నిర్మాణంలో ఆర్‌వీవీ సత్యనారాయణ నటిస్తూ నిర్మించడం, నరేష్ దెక్కల దర్శకత్వం వహించడం అభినందనీయమన్నారు. నేటి తరానికి అల్లూరి చరిత్ర తెలుసుకోవడానికి ఈ చిత్రం దోహదం చేస్తుందని తెలిపారు.

## సాలూరు తాసిల్దార్ పై డీ ఆర్ ఓ కు ఫిర్యాదు చేసిన:బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ గొర్లె బానోజీరావు



:మన్యం జిల్లా.. సాలూరు పట్టణం సర్వే నెంబరు 175/1లో య.3.14 సెంట్లు భూమి లింక్ డగ్లాస్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ పేరున ఉన్న భూమిని జోసెఫ్ డానియల్ గోడి ముటేషన్ చేసిన సాలూరు తాసిల్దార్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ముడి టేషన్ చేసిన దానిని అమలు కాకుండా ఆపాలని పార్వతీపురం మన్యం జిల్లా రెవెన్యూ అధికారికి దరఖాస్తు రూపంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. సాలూరు పట్టణంలో సర్వేనెంబర్ 175/1లో య.3.14 సెంట్లు భూమిని డగ్లస్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అసోసియేషన్ ( రిజిస్ట్రేషన్ నెంబర్ 200/1976) ద్వారా సాలూరు చెందినకు కూనిశెట్టి నాగభూషణం దగ్గర కొనుగోలు (రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్.1035/1978) కొనుగోలు చేశారు. కానీ ప్రస్తుతం మోటివేషన్ మాత్రం జెసఫ్ డానియల్ గోడి పేరున ముడిటేషన్ చేయడం జరిగింది. ఈ యొక్క ముడిటేషన్ చెల్లదని తెలిపారు. ఈ యొక్క ఆస్తిని అమ్మాలంటే కోర్టు ఉత్తర్వులు గాని సంఘ సభ్యులు తీర్మానం గాని అవసరం. ఈ ఆస్తి విషయంలో వారసుల మధ్య తగువులు కారణంగా రాష్ట్ర హైకోర్టులో .14742/2024) ఈ ఆస్తి విషయము హైకోర్టులో పెండింగ్ ఉండగా మ్యూటేషన్ జరిగింది. ఇది చట్ట వ్యతిరేకమని తెలిపారు. ఇలా ఉంటే ఈ ఆస్తిపై పాచిపెంట మండలం విశ్వనాధపురం గ్రామానికి చెందిన కిర్ల నారాయణరావు, మరి కొంతమంది కలసి పురోని అగ్రిమెంట్ చేయించుకున్నారు. మొత్తం భూమి రూ.4,10,00,000/అక్షరాల నాలుగు కోట్ల పది లక్షల రూపాయలు కొనుగోలు చేసినట్టు పురోణి కట్టారని అడ్వాన్సుగా రూ.1,00,00,000/అక్షరాల కోటి రూపాయలు ఇచ్చినట్లుగా ఇరు వర్గాల అగ్రిమెంట్ చేసుకున్నారు. ఇందులో ముఖ్యంగా అడ్వాన్స్ గా ఇచ్చిన కోటి రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో లెక్క తేల్చాలని, ఏ విధంగా వచ్చింది. దీనిపై ఇన్కమ్ టాక్స్ అధికారులకు కంప్లైంట్ కాపీ పంపించమని తెలిపారు. ఈ యొక్క విషయంపై జిల్లా కలెక్టర్ వారు ఎంక్వయిరీ చేసి మ్యూటే షన్ ని తక్షణమే ఆపాలని సాలురు తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని సొసైటీ కి సంబంధించిన ఆస్తిని కాపాడవలసిన అధికారులే ఇటువంటి తప్పులు చేయడం సరికాదని తెలిపారు. దరఖాస్తు తో పాటు డాక్యుమెంట్, 1- బి, అగ్రిమెంట్ జత చేయడం జరిగిందని సాలూరు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి గొర్లె బానోజీరావు తెలిపారు.

## మంచినీరు కుళాయిలు ఇవ్వండి మహా ప్రభో...!!

చోడవరం / రావికమతం : రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామం 3 కుటుంబాలు పి వి టి జి కొంది తెగ గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. మంచినీళ్లు కోసం గడ్డినీరును ఆశ్రయిస్తూ. నీళ్లు తాగడంతో తెరుచు పిల్లలకి అనారోగ్యం గురవుతున్నారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు అధికారులు ఫిర్యాదు చేసిన. పట్టించుకోవడం లేదు ప్రధానమంత్రి జల్ జీవన్ మిషన్ పి.వి. టీ.జీ.కి ప్రత్యేక పథకం ఏర్పాటు చేసిన మాకు దాని ఆ పథకాన్ని వర్తింప చేయలేదు. ఈ మధ్యకాలంలో మా గ్రామానికి కరెంటు సౌకర్యం కల్పించారు. మంచిది సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాము. తరచూ అనారోగ్యం గురవుతే డోలీలు కట్టుకొని చీమలపాడు పంచాయతీ కేంద్రానికి రావాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం డోలీలను అర కడతామని ఓ పక్క ప్రచారం చేస్తూ మా గ్రామాలకి రోడ్ సౌకర్యం కూడా కల్పించాలేదని గేమిలి శ్రీను, మర్రి చిలుకమ్మ, మర్రి గౌరి ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గురుకుల విద్యాలయాలలో ప్రవేశాలు

అనకాపల్లి, మార్చి 14: 2025- 26 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దళికాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ వి.వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 5,6,7,8 వ తరగతులు మరియు ఇంటర్ ప్రథమ సంవత్సరం, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్ విధానంలో ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 25వ తేదీన ఉదయం, కళాశాలలో ప్రవేశాలకు అదేరోజు మధ్యాహ్నం ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. కావున ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గురుకుల విద్యాలయాలలో ప్రవేశాలు పొంది, చక్కటి విద్యను అభ్యసించాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





విజయనగరం, భోగాపురం, : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానానికి నిర్వహిస్తున్న ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన ముందుగా జిల్లా కేంద్రంలోని మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం భోగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రిసైడింగ్ అధికారులు, ఏజెంట్లతో మాట్లాడి పోలింగ్ శాతం, సదుపాయాలు, ఇతర పరిస్థితులపై ఆరా తీశారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా, త్వరత్వరగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతోందని చెప్పారు. ఉదయం 8 గంటలకే జిల్లాలోని 29 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ మొదలయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,223 మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్లు ఇబ్బంది పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. విజయనగరంలో ఎక్కువమంది ఓటర్లు ఉండటం వల్ల ఇక్కడ మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారుఈ పర్యటనలో ఆర్‌డిఓ డి.కీర్తి, విజయనగరంలో తాసిల్దార్ కూర్మనాధరావు, భోగాపురంలో తాసిల్దార్ సురేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కలియుగ దైవం వడ్డది వెంకటేశ్వర స్వామి కళ్యాణరాట...

హాజరైన చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు



చోడవరం/ బుచ్చయ్యపేట, : బుచ్చయ్యపేట మండలం లో ఉత్తరాంధ్ర ప్రసిద్ధి గాంచిన వడ్డాది గిరిజాంబ గిరిపై కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కళ్యాణోత్సవాలకు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం కళ్యాణరాట ప్రతిష్టించారు. అర్చకులు శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు, వారి అన్న కుమారుడు దొండా శ్రీరామ్ శాస్త్రోక్తంగా పూజలు జరిపి కళ్యాణరాట వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు హాజరయ్యారు. స్వామివారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేని ధర్మకర్త ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్త కన్నబాబు మాట్లాడుతూ మార్చి 9వ తేదీ రాత్రి స్వామివారి దొంగ పెళ్లితో ఉత్సవాలు ప్రారంభమై 15 వ తేదీ పుష్పాంజలి సేవతో ముగుస్తాయి అన్నారు. 10న స్వామివారి కళ్యాణం, 14 న నాగవల్లి వసంతోత్సవం నిర్వహిస్తామన్నారు. శివరాత్రి నుండి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తామన్నారు శివరాత్రి నుండి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే రాజు గ్రామ పెద్దల సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, కూటమి నేతలు అడపా నరసింహమూర్తి, దొండా సన్యాసిరావు, దొండా నరేష్, దొండా నానాజీ, ధర్మతేజ చైర్మన్ ఎస్ఎస్ఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది వెంకన్న ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తాం..

చోడవరం ఎమ్మెల్యే రాజు

విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ



చోడవరం /(బుచ్చయ్యపేట), : గ్రామపెద్దలు, ఆలయ వంశం పర ధర్మకర్తలు అందరి ఏకాభిప్రాయంతో వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మరోసారి హామీ ఇచ్చారు. బుధవారం వడ్డాదిలో వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఏకాభిప్రాయం లేనందువలన కల్యాణ మండపం నిర్మాణం నిలిచిపోయిందన్నారు. వెంకటేశ్వర స్వామికి గ్రామ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ దఫా ఖచ్చితంగా కళ్యాణ మండపాన్ని కట్టి తీరుతామన్నారు. వెంకన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త దొండా కన్నబాబు, దొండా శ్రీరామ్, ఎంపీపీ డి.నాగేశ్వరీ దేవి ,కూటమి పార్టీల నేతలు గేదెల సత్యనారాయణ, దొండా సన్యాసిరావు, నరేష్, అడపా నరసింహమూర్తి, జి. కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ దాడి గోవింద, ధర్మతేజ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీఓ



బుచ్చయ్యపేట, : బుచ్చయ్యపేట మండలం తురకలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో సచివాలయంలో ఉపాధి హామీ (ఎనర్జీఎస్) పనులను గురువారం ఎంపీడీఓ వి. విజయలక్ష్మి పర్యవేక్షించారు. సకాలంలో కూలీలను టైంకి పనులలో హాజరు పరిచి సమయానికి పనుల నుండి విరమింప చేయాలని మేట్లను ఆదేశించారు. వీలైనంతవరకు ఉదయం 6 గంటలకే పనులలో హాజరై 9 లోపు పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులలో మధ్యాహ్నం 12 అయిన ఎండలో పడి పనిచేస్తుండడంతో ఎంపీడీవో మెట్ల పై అసహనాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజావ్యతిరేకత తట్టుకోలేకనే అక్రమ అరెస్టులు

- పవన్ కళ్యాణ్ ప్రలోభంతోనే పోసాని అక్రమ అరెస్టు

- కేసులు పెడితే ఎదిరించి నిలబడతాం

కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డ వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం : ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకనే రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. పోసాని అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పవన్, లోకేష్ ఇద్దరి దగ్గర రెడ్ బుక్స్ ఉన్నాయని, భారత రాజ్యాంగం అనుసరిస్తూ నిర్వర్తించాల్సిన బాధ్యతలను తుంగలో తొక్కుతూ కేవలం కక్షపూరిత రాజకీయాలకే పరిమితమయ్యారని మండిపడ్డారు. పోసాని అరెస్టు పవన్ కళ్యాణ్ ఆలోచన అని ఆరోపించారు. ప్రఖ్యాతి చెందిన ఆంధ్రప్రదేశ్ నేడు చంద్రబాబు కబంధ హస్తాలలో ప్రపంచవ్యాప్తంగా ఇమేజ్ డామేజ్ అవుతుందని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వాళ్లే తగిన గుణపాఠం చెప్తారని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలని రాజ్యాంగానికి విరుద్ధంగా నడిచే వారిపై ఎంతటి వారినైనా జగన్మోహన్ రెడ్డి 2.0 లో విడిచిపెట్టేదే లేదన్నారు. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన ఎదిరించి నిలబడతామని, తమ వెనుక జననేత జగన్ మోహన్ రెడ్డి అనే మహాశక్తి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అసలు పరిపాలన జరుగుతుందా అని ప్రశ్నించారు. సామాన్య ప్రజలకి అందని సంక్షేమ ఫలాలు, అభివృద్ధినోచుకొని ఆంధ్రప్రదేశ్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మాటే లేదన్నారు. కేవలం రెడ్ బుక్కు పేరుతో కక్షపూరితమైన రాజకీయాలు చేస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే వైసిపి గొంతును నులిపేపనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంటే కేంద్రమంత్రి అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర పరిణామాలపై కేంద్రం జోక్యం చేసుకొని కట్టడి చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు.

# ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం..చెల్లించక తప్పదు మూల్యం..

ఆదమరిస్తే అంతే మరి...పొంచివున్న పెను ప్రమాదం ??

బోర్ బావి లో చిన్నారుల మరణాలు

అధికారులు కు గుర్తు లేవా..??

చోడవరంలో ప్రమాదకరంగా బోరు వెల్

భయాదోళనలు కు గురవుతున్న స్థానిక ప్రజలు

పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

చేతులు కాలిని తరువాత ఆకులు పట్టుకుంటే ఎలా..??



చోడవరం, : చోడవరం పట్టణంలో ఫోర్ ఎస్ కళాశాల ముందు రోడ్డు పక్కన బోరు వెల్ తెరచి ఉండడంతో స్థానిక ప్రజలు భయాదోళనలు కు గురవుతున్నారు. స్థానిక చీడికాడ రోడ్డులోని నూకాలమ్మ గుడి నుండి కందర్ప కాలనీలో ఉన్న పార్కుకి వచ్చే సీసీ రోడ్డు పక్కన బోర్ తీయించి కనీసం మూత వేయకుండా అలాగే ఉంచేశారు. గత కొన్ని రోజులుగా అలా ఉండడంతో ఆ ప్రాంతంలో తిరిగే చిన్నారులు, వృద్ధులు భయపడుతున్నారు. చిన్నపిల్లలు బోరు కన్నం మీద కాలు పెడితే ఎంత ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోరు బావి రూపంలో మృత్యు కుహరం నోరు తెరుచుకొని కూర్చుంది. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం తో పొంచివున్న పెను ప్రమాదం ఆదమరిస్తే అంతే మరి చెల్లించక తప్పదు భారీ మూల్యం బోర్ బావి లో పడి దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంఘటనలు చిన్నారుల మరణాలు అధికారులు కు గుర్తు లేవా చేతులు కాలిని తరువాత ఆకులు పట్టుకుంటే ఎలా ప్రమాదం జరగక ముందే అప్రమత్తం గా ఉండవలసిన అధికారులు నిర్లక్ష్యం తో నిద్రపోతున్నారు. అలాగే ఇప్పటికైనా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బోరు వెల్ పై మూత

# డాక్టర్ మణి భూషణ్ సంస్థ వి.టి.టి.ఎఫ్ పర్యాటక అభివృద్ధిలో అజరామర సేవలు




విశాఖపట్నం : ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ద్వార ఎన్నో పర్యాటక అభివృద్ధి అజరామర సేవలు, అఖండ మహాభారతావని లో ఎల్లలు లేని విధంగా జరుగుతున్నాయని, సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్, ప్రముఖ దర్శకుడు , జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గురువారం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే స్వచ్ఛంద సేవాసంస్థల వేడుక " ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం " అని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వార పర్యాటక అభివృద్ధి కోసం ఎన్నో లఘు చిత్రాలు , డాక్యుమెంటరీలు , రీల్స్ , ఫోటో టూర్ గైడ్ పుస్తకాలూ , గైడ్ బుక్స్ , సావనీర్ బుక్స్ , కాఫీ టేబుల్ బుక్స్, రూట్ మ్యాప్స్, పర్యాటక జ్ఞాపికలు , హస్తకళా వస్తువులు , టూరిజం రుచులు , అవగహన సదస్సులు , చిల్డ్రన్ విజ్ఞాన విహార యాత్రలు , ప్రకృతి మరియు పర్యావరణం పై ప్రజల్లో చైతన్య సదస్సులు , మన భారతీయ సంస్కృతి సంప్రాదయాలకు , కళలకు ప్రోత్సాహం కోసం ప్రతి ఏటా ప్రముఖుల తో రంగస్థల , డివైన్ ఉత్సవాలు , ప్రాచీన దేవాలయాల పరిరక్షణ కోసం పురాతన దేవాలయాల దృశ్య రూపకాలు, పర్యాటకులకు 24 గంటల ఉచిత హెల్ప్ లైన్ ద్వార సమాచారం అందించడం , ఫెస్టివల్స్ సమయంలో పర్యావరణ హితమైన పద్ధతులకు సమాజం లో పెద్ద పీటవేయడం వారిని జాగృతపరచడం. మానవత్వం తో ఎన్నో సామాజిక సేవలు, వృద్ధులు , పిల్లలు , యువకులు ప్రతిఒక్కరికి ఏదో విధంగా సహాయం చేస్తూ, తల్లో నాలికల తమవంతు భాధ్యతను నిర్వర్తిస్తూ , యువతకు ఉపాధి అవకాశాలకోసం నైపుణ్యమైన కంప్యూటర్ విద్యను అందిస్తూ , ఎవరికీ వారు వ్యక్తిగతంగా జీవనోపాధి పొందేలా శిక్షణ ఇస్తూ , వేలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి మేము సైతం అని నిరూపిస్తూ , యువ పారిశ్రామిక వేత్తలకు పర్యాటక రంగం ఎంతో ఉపయోగమని , "ఎంపవర్మెంట్ టూరిజం" ద్వార కుత్రిమ మేధస్సు తో రాబోయే రోజుల్లో డిజిటల్ టూరిజంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోబోతున్నాయని , పర్యాటకం కొత్తపుంతలు తొక్కుతుందని ఈ రంగం లో విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ఇన్నోవేటివ్ టూరిజం ద్వార ప్రపంచ పర్యాటకులకు నిస్వార్ధ సేవలు అందిస్తున్నది , ప్రపంచం లో నే ఏకైక పర్యాటక స్వచ్ఛంద సంస్థగా భారత దేశ ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తికి ఎంతో దర్శినికత తో , పర్యాటక రంగానికి మార్గదర్శి గా డాక్టర్ మణి భూషణ్ గారి సేవలు అజరామరం. డాక్టర్ రేగిడి మణి భూషణ్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా కెరీర్ ప్రారంభించి చిన్నతనం నుండి ప్రకృతి పట్ల ఉన్న మక్కువతో ఫిలిం డైరెక్షన్ కోర్స్ చెన్నై నుండి నేర్చుకొని , పర్యాటకరంగం అభివృద్ధికి రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు పొందిన డాక్యూమెంటరీ ఫిలిమ్స్ తయారుచేసి , విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ అనే టూరిజం స్వచ్ఛంద సంస్థ ద్వారా పర్యాటక అభివృద్ధికి కావలసిన సేవలను అందిస్తూ ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు , మానవతా వాది, ప్రకృతి ప్రేమికుడు, ప్రపంచ పర్యాటకుల మన్ననలు పొందిన ఇన్నోవేటివ్ డైరెక్టర్ , ఉత్తమ ఎన్ జి ఓ గా ప్రేమను పంచుతున్న మహనీయ సేవ రారాజు. అయన చేసిన ఎన్నో ఏళ్ళ వినూత్న పర్యాటక సేవలకు గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారి నుండి సేవలకు గుర్తింపు లభించింది. పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు భవిష్యత్తులో భాగస్వామ్యానికి అపూర్వ అవకాశం, గౌరవం దక్కిందని తెలిపారు .ఈ సందర్భంగా ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం శుభాకాంక్షలు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ


## గోవాడ సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై విరుచుకుపడ్డ చెరుకు రైతులు

గోవాడ సుగర్ ఫ్యాక్టరీ సమస్యలు పై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి...

చెరుకు రైతు సంఘం అధ్యక్షులు

అనకాపల్లి, : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ సమస్యలు పై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలని లేకపోతే రైతాంగం పెద్ద ఎత్తున ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు ఏర్పడతాయని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రీ అప్పారావు హెచ్చరించారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో విద్యుత్ సమస్యలు వలన ఫ్యాక్టరీ ఆగిపోవడంతో గురువారం రైతులు పెద్ద ఎత్తున రోడ్డుకి అడ్డంపడి ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం యొక్క ఉదా సీనతపై విరుచుకుపడ్డారు. సంవత్సరానికి 5 లక్షల టన్నుల క్రసింగ్ చేసే సుగర్ ఫ్యాక్టరీ ఈ ఏడాది సీజన్ లో అనేక సమస్యలు తో దాఫాదాఫాలు గా ఆగిపోవడం రైతులను తీవ్ర ఆవేదన కు గురిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇవ్వడంలో గాని క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచడంలో గాని పూర్తిగా విఫలమైనది. రాష్ట్రంలో 11 సహకార షుగర్ ఫ్యాక్టరీలు ఉంటే అనకాపల్లి జిల్లాలో గోవాడ ఫ్యాక్టరీ ఒకటే క్రషింగ్ చేస్తుంది. ఆ ఒక్క ఫ్యాక్టరీకి ప్రభుత్వం సహకరించకపోతే రైతులు మీద ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఎలాంటిదో తెలియజేస్తుందని రైతాంగం పెద్ద ఎత్తున ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు కల్పించుకోకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలి ఫ్యాక్టరీ యాజమాన్యం కి కూడా బాధ్యతగా ఉండాలి లేకపోతే ఆంధ్రప్రదేశ్ సంఘం పెద్ద ఎత్తున రైతులు సమీకరిస్తుందని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రీ అప్పారావు హెచ్చరించారు.

## పర్మిషన్ లేని భారీ షెడ్ నిర్మాణం




తెలంగాణ బ్యూరో : మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధి జోడిమెట్ల సూర్య హాస్పిటల్ ఎదురుగా పర్మిషన్ లేని భారీ షెడ్ నిర్మాణం. ఎక్కడ కనిపించని మున్సిపల్ అధికారులు. పెద్ద ఎత్తున ముడుపులు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు. గతంలో కూల్చిన మళ్లీ నిర్మాణాలు చేపడుతున్న యజమాన్యం. బడా బాబుల అండదండలతో మళ్ళీ నిర్మిస్తున్న వైనం. బడా బాబులకు జంకుతూ ఇంత పెద్ద అక్రమ భారీ నిర్మాణం జరుగుతుంటే అటువైపు వెళ్లకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంతవరకు ఎలాంటి నోటీసులు ఇవ్వని మున్సిపల్ అధికారులు. మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ షెడ్ నిర్మాణాన్ని నేలమట్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు....

## ఎస్పీ తుహిన్ సిన్హా పర్యటన :

అనకాపల్లి, : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కసింకోట, బజార్ వీధి, ఎం.పీ.పీ స్కూల్ నెంబర్:2 లో ఉన్న 104వ పోలింగ్ కేంద్రాన్ని మరియు అనకాపల్లి, జీ.వీ.ఎం.సీ (మెయిన్ స్కూల్) రిసెప్షన్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భనలో అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టీ.వి. విజయ్ కుమార్, కసింకోట ఎస్సై మనోజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.






## రోటరీ సేవలను మరింత విస్తృతం చేస్తాం..



అనకాపల్లి, : అనకాపల్లి రోటరీ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తామని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్ల వెంకటేశ్వరరావు అన్నారు.. పట్టణంలోని రోటరీ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోటరీ క్లబ్ అనేక సేవలను అందిస్తుందన్నారు. అందులో భాగంగా ప్రధానంగా ఏడు అంశాలపై మరింత లోతుగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచ శాంతి నిర్వహణలో భాగంగా ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున శాంతి స్తూపాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు . ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు .గర్భాశయ, ముఖం ద్వారా క్యాన్సర్ నివారణకు వ్యాక్సి నేషన్ పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు చెప్పారు. తల్లిపాల నిధి పలుచోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో కేజీహెచ్ లో కూడా ఈ నిధి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు. మహిళలు చదువుకునేందుకు ప్రోత్సాహం అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. వాటర్ ప్లాంట్ల నిర్వహణ ద్వారా మంచినీరు అందెందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు .ప్రభుత్వం అనుమతిస్తే స్మశానానికి తీసుకెళ్లకుండా ఇంటి వద్ద దహనం చేసే మొబైల్ దహన వాటికను అనకాపల్లిలో ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు .ఇప్పటికే 19 మిషన్లు 15 లక్షల రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ తప్ప మిగిలిన దేశాల్లో రోటరీ పోలియో నిర్మూలన సేవలను చేపట్టినట్లు తెలిపారు. భారతదేశంలో వంద శాతం విజయవంతమయిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి రోటరీ అధ్యక్షులు నడిపల్లి రాజేష్,కార్యదర్శి అనిల్,బుద్ధ రమణా జి, కాండ్రేగుల మురళీకృష్ణ,బుద్ధ రాజేష్ . తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com